నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 25 | జూన్ | 2025 | పేజీలు : 21



2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణను మొదటి స్థానంలో నిలిపాం

ప్రజా ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత రైతులకే

18 నెలల్లో 1 లక్ష 4వేల కోట్లు కేవలం రైతుల కోసం ఖర్చు చేసిన రైతు ప్రభుత్వం

కేసీఆర్ రైతు బంధు ఎగ్గొడితే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 7వేల 6వందల 25 కోట్లు విడుదల చేశాం

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారిని ప్రోత్సహిస్తున్నాం

సచివాలయం సాక్షిగా రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు ఇవాళ పండుగ చేసుకుంటున్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఉమ్మడి జిల్లాలో పండుగ వాతావరణంలో జరిగిన ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం

పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, రైతులు, నేతలు







# దేశంలోనే తెలంగాణ 1



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 24, మేజర్ న్యూస్: 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిపామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం వానా కాలం పంట సాగుకు ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం కేవలం 9 రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ సచివాలయం నుండి మిగతా 2లో..



# జాలకుంటలో మట్టి తవ్వకాలు

ఆరు టిప్పర్లు, రెండు హిటాచీలు సీజ్..!

గంటల వ్యవధిలోనే

సీజ్ చేసిన వాహనాలు మాయం..!



2 లో



# ఆలయ భూమి అన్యాక్రాంతం..?

శ్రీ హనుమాన్ ఆలయ భూమిని ఆక్రమించిన రియల్ వ్యాపారులు

2008లోనే భూమిని ఆలయానికి అప్పగించాలని సబ్ కలెక్టర్ ఆదేశం


పట్టించుకోని రెవెన్యూ అధికారులు

ఆలయ భూమిని రక్షించుకుంటామన్న పరిరక్షణ కమిటీ సభ్యులు

## ప్రత్యేక అలంకరణలో ఊకల్ నాగేంద్రుడు

ప్రత్యేక పూజలు చేసిన రోహిణి హాస్పిటల్ ఎండి డాక్టర్ బుచ్చిరెడ్డి

స్వామి వారికి 21 కేజీల పసుపు...21 కేజీల విభూదితో అభిషేకం



3 లో

## సాంస్కృతిక సారథి కళాకారిని అంజలి భౌతిక కాయానికి ఘన నివాళులు



3 లో

# దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్






మొదటి పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన రైతు భరోసా ముఖాముఖి కార్యక్రమం ఉమ్మడి జిల్లాలో పండుగ వాతావరణంలో జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు , ప్రజా ప్రతినిధులు, రైతులు, నేతలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయం సాక్షిగా రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు ఇవాళ పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రైతాంగం అండతో చిన్న వయస్సులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టానన్నారు. ప్రజా ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత రైతులు అని ఆ తరువాత మా ఆడబిడ్డలు, ఉద్యమకారులు, విద్యార్థులు అని అన్నారు. ఆనాడు కేసీఆర్ రైతు బంధు ఎగ్గొడితే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 7625 కోట్ల నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ చేసి ఆత్మగౌరవాన్ని నిలబెట్టామన్నారు. 25 లక్షల 35వేల 964 మంది రైతులకు 20 వేల 617 కోట్లు వారి ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేశామని తెలిపారు. 2024 ఆగస్టు 15 న రైతులను రుణ విముక్తులను చేశామన్నారు. ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ చెప్పిండని వడ్లు కొనం అని మాట్లాడిండని కానీ మా ప్రభుత్వంలో వరి పండించండి చివరి గింజ వరకు కొనడమే కాదు , మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని మాట ఇచ్చామని తెలిపారు. మా మాట పై నమ్మకంతో రైతులు దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా నిలబెట్టారన్నారు. 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే తెలంగాణ ను మొదటి స్థానంలో నిలిపామన్నారు. దళారుల దోపిడిని నిలువరించి రైతును ఆదుకున్న చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. 18 నెలల్లో 1 లక్ష 4 వేల కోట్లు కేవలం రైతుల కోసం ఖర్చు చేసిన రైతు ప్రభుత్వం మాదన్నారు. సాంబ వడ్ల కు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. రైతును రాజుగా చేసి వ్యవసాయాన్ని పండు గ చేశామని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లుతున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారిని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్ర తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ రామకృష్ణారావు, మంత్రులు తదితరులు పాల్గొన్నారు.





## జాలకుంటలో మట్టి తవ్వకాలు

భీమదేవరపల్లి, జూన్ 24(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. చెరువులు, కుంటలు తేడా లేకుండా యధేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వి విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. మండలంలోని ముస్తఫాపూర్ గ్రామ శివారులోని జాలకుంటలో ఓ సంస్థకు చెందిన వారు గత కొన్ని రోజులుగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. హితాచి లతో కుంటను చెరబట్టి టిప్పర్లతో అక్రమంగా మట్టి రవాణా చేశారు. కుంట నుంచి దాదాపు 1000 టిప్పర్లకు పైగా మట్టిని తరలించి లూటీ చేశారు. జాల కుంటకు సంబంధించిన ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ను పూర్తిగా ధ్వంసం చేయడంతో పాటు వన్యప్రాణులకు రక్షణ లేకుండా చేశారు. దీంతో మట్టి మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.

### సీజ్ చేసిన టిప్పర్లు మాయం..!

జాలకుంటలో అక్రమ మట్టి తవ్వకాలు జరిగాయని తెలుసుకున్న ఇరిగేషన్ శాఖ డిఈ సుధాకర్ తన సిబ్బందితో మంగళవారం కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కుంట వద్ద ఉన్న రెండు హితాచీలు, ఆరు టిప్పర్లను సీజ్ చేసి స్థానిక రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఇరిగేషన్ డి ఈ సుధాకర్ తెలిపారు. కానీ సీజ్ చేసిన టిప్పర్లు గంటల వ్యవధిలోనే మాయం కావటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దీనిపై ఇరిగేషన్ శాఖ డి ఈ సుధాకర్ ను వివరణ కోరగా రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు సహకరించడం లేదని మీడియాకు తెలిపారు. ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్ అధికారుల సమన్వయ లోపంతోనే ఇలా జరిగి ఉంటుందని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏది ఏమైనా అక్రమార్కులకు అధికారులు సహకరిస్తున్నారా..? లేక ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారా..! అనే సందేహాలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. అక్రమ మట్టి రవాణా వెనక బడా నాయకుల హస్తం ఉన్నట్లు సమాచారం.

## ఆలయ భూమి అన్యాక్రాంతం..?

ములుగురూరల్, జూన్ 24 ( మేజర్ న్యూస్ సూర్య) : కొందరు రియల్ వ్యాపారులు ఆలయ భూమికి ఎసరు పెట్టారు.. 1966-67 నుంచి ఆలయానికి చెందిన భుమిగా రికార్డుల్లో ఉండగా కొందరు రియల్ వ్యాపారుల కళ్ళు ఆ భూమి పై పడ్డాయి. 163జాతీయ రహదారికి అనుకొని ఉండటంతో ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు పనులు చేస్తున్నారు.. ఆలయ భూమిలో ఏకంగా నిర్మాణాలు చేపట్టారు. దీంతో ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులు మంగళవారం భూమిని పరిశీలించారు. ములుగులోని శ్రీ హనుమాన్, శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయం (శ్రీ క్షేత్రం) కు సంబంధించిన 1.01ఎకరాల భూమిని అక్రమిస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఈదమ్మగడ్డ వద్ద అతి ప్రాచీనమైన పవిత్ర స్థలం శ్రీ హనుమాన్ ఆలయానికి చెందిన ఒక ఎకరం ఒక గంట భూమి 409/అ/అ, 409/అ/ఆ సర్వే నంబర్లలో ఉందని, ఆలయ భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారనీ విమర్శించారు. 2008 నవంబర్ 25న అప్పటి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ సువర్ణ పాండాదాస్ ఈ భూమిని పరిరక్షించాలని తహసీల్దార్కు లేఖ రాశారాన్నరు. ఈ ఆలయ భూమి దేవర ఇనాం భూమిగా గుర్తింపు పొందిన ప్రాముఖ్యత గల స్థలమన్నారు. ప్రస్తుతం అదే భూమిలో అధికారులే స్వయంగా భాగస్వాములై బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టడం సరికాదన్నారు. ములుగు పట్టణంలో చాలాచోట్ల ప్రభుత్వ ఖాళీ భూములు ఉన్నప్పటికీ, ప్రత్యేకంగా శ్రీ హనుమాన్ గుడి స్థలాన్ని మాత్రమే లక్ష్యంగా తీసుకున్నారనీ, ఇలాగే కొనసాగితే ఊరుకునేది లేదన్నారు.



ఆలయ, హిందూ, ప్రజా సంఘాలతో కలిసి ఆలయ భూమి రక్షణకై పోరాడుతామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ భూ పరిరక్షణ కమిటీ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, సిరికొండ బలరాం, వాసుదేవ రెడ్డి, పొడాల ఓం ప్రకాష్, కొత్త సురేందర్, శ్రీ క్షేత్రం ఆలయ కమిటీ అధ్యక్షుడు గంధ్రకోట కుమార్, డాక్టర్ సుతారి సతీష్, ఇమ్మడి రాకేష్ యాదవ్, ఎల్కతుర్తి రాజన్న, చారి, శ్రీనివాస్, రాకేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.





# ప్రత్యేక బస్సు టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 24 (మేజర్ న్యూస్): జిల్లా ప్రజలు ప్రత్యేక బస్సు టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో ప్రత్యేక టూర్ ప్యాకేజీ పోస్టర్, ప్రచార కరపత్రాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రూట్ 1లో రామప్ప- భోగతా జలపాతం -మల్లూరు ఎక్స్‌ప్రెస్ బస్సు ద్వారా సందర్శనకు ఒక్కొక్కరికి 530 రూపాయలు ఒక్కరోజుకు, అదేవిధంగా రూట్ 2 ద్వారా పంచారామాలు ప్రసిద్ధ 5 శివాక్షేత్రలైన అమరావతి, బీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట సందర్శనకు ఒక్కొక్కరికి 2300 రెండు రోజులకు ఉంటుందని అన్నారు. భక్తులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించు కోవాలని, హనుమకొండ బస్సు స్టాండ్ నుండి ఈ నెల 27న పంచారామాలు యాత్ర బస్సు బయలుదేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్-2 డిపో మేనేజర్ జ్యోత్స్న, కలెక్టరేట్ పరిపాలనా అధికారి రాజ్ కుమార్, జిల్లా అధికార, తదితరులు పాల్గొన్నారు. కాగా ఐదు పంచారామాలను సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు దర్శనం చేసుకుని తరించాలనే సదుద్దేశంతో ఈ యొక్క పంచారామ క్షేత్ర యాత్ర



చేపట్టామని, ఇందులో భాగంగా మధ్యాహ్నం, రాత్రివేళ భోజన సదుపాయాలు స్థానిక ఆలయాల అన్నదానాల వద్ద ఉచితంగా భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఆసక్తి ఉన్నవారు అక్కడి అన్నదానంలో పాల్గొనవచ్చుని సూచించారు. ఆసక్తి ఉన్న భక్తులు దర్శనంతో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు సూర్యప్రతినిధికి తెలిపారు.

---

### పేదవారి కల అంచెలంచెలుగా అభివృద్ధి చేయడమే

## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### గ్రామ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్



నరసింహులపేట జూన్ 24 సూర్యా మేజర్ న్యూస్. పేదవారి కల అంచలం చెలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం గ్రామ పార్టీ అధ్య క్షులు మహబూబ్ ఖాన్. మండలం రామన్నగూడెం గ్రామంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం, రైతు భరోసా, నూతన రేషన్ కార్డు వ్యవస్థ,పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ అంబేద్కర్ సెంటర్లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్ చిత్రపటాలకు పలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### డిగ్రీ స్పాట్ అడ్మిషన్స్ కు ఈ నెల 30వరకు గడువు

గీసుగొండ జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య): జనగాం జిల్లా పెంబర్తిలో గల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ 24 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె. భాగ్యలక్ష్మి తెలిపారు. బిపిసి,ఎంపీసీ ,ఎమ్ఎస్సిఎస్,ఎమ్ఇసిఎస్, ఎమ్ పిసిఎస్, బీజడ్సి,బి కామ్ సిఏ,బి.ఏ (ఇ పిహెచ్ ) కోర్సులు ఉన్నాయని, ఇంటర్ పాస్ అయిన ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 30లోగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు హాస్టల్ వసతి, యూనిఫామ్,నోటుబుక్స్, ట్రాక్ సూట్, బెడ్ షీట్లు, ప్రతి నెల కాస్మోటిక్ అమౌంట్ 275/-రూపాయలు అందజేస్తామని పేర్కొన్నారు.పూర్తి వివరాలకు 7013310928,9441255110 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ల్యాబర్తి పాఠశాలకు ఆట వస్తువుల పంపిణీ





వర్ధన్నపేట జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మండలం ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ వర్ధన్నపేట పాల్గొని 10 వేల రూపాయల ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డి టి సి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో భాగంగా గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడా విద్యార్థులకు ప్రశంసిస్తూ ఆటలతో విద్యార్థులు మానసిక ఉల్లాసం పొందుతారని పేర్కొన్నారు గత సంవత్సరం లేబర్తి పాఠశాలలో సాధించిన 100 శాతం ఎస్ఎస్సి ఫలితాలు , మండల ద్వితీయ స్థానాన్ని సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాలకు ఎటువంటి మౌలిక వసతులు కావాలన్నా లయ న్స్ క్లబ్ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు .ఆనంతరం మాజీ అధ్యక్షులు సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఆటల్లో, సాంస్కృతిక కార్యకలాపాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొంటే విద్యలో కూడా రాణిస్తారని పేర్కొంటూ దాతల సహకారంతో బడిని అభివృద్ధి చేస్తున్న ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వర్ధన్నపేట బాధ్యులు సుదర్శన్ రెడ్డి , సునీల్ , నరసయ్య , సతీష్ , ప్రభాకర్ , వెంకన్న తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి కళాకారిని అంజలి భౌతిక కాయానికి ఘన నివాళులు

### నివాళులర్పించిన డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, సంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు కంబలపల్లి సత్యనారాయణ



ఇనుగుర్తి, జూన్ 24,మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కూతురు, ప్రియుడి చేతిలో హత్యకు గురైన సట్ల అంజలి భౌతిక కాయానికి ఇనుగుర్తిలో అంత్యక్రియలు జరిగాయి.సాంస్కృతిక సారథి కళాకారిని గా అంజలి మహబూబాబాద్ జిల్లా లో పనిచేసింది.గత మాసం వరకు జిల్లాలో పని చేసిన అంజలి బదిలీ పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు వెళ్ళిందనీ గత మాసం వరకు ఇక్కడ పనిచేసిన అంజలి స్థానిక కళాకారులతో విడదీయరాని పెన వేసుకుందని, సామాజిక ఉద్యమాలు, సాంఘిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని కంబాల పల్లి సత్యనారాయణ తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు నివాళులు అర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం పదవేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా సంస్కృతిక సారధి టీం లీడర్స్ కొమ్మిరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, సంస్కృతిక సారి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, బండ వెంకన్న, దర్శనం యుగేందర్, ప్రవీణ్, నరేష్, డప్పు శీను , పాషా, ఐలేష్ , తదితర సభ్యులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో ఊకల్ నాగేంద్రుడు

### ప్రత్యేక పూజలు చేసిన రోహిణి హాస్పిటల్ ఎండి డాక్టర్ బుచ్చిరెడ్డి

### స్వామి వారికి 21 కేజీల పసుపు...21 కేజీల విభూదితో అభిషేకం

గీసుగొండ జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోనే ప్రసిద్ధమైన ఊకల్ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కృష్ణ అంగరక చతుర్థి సందర్భంగా స్వామివారికి విశేషాలంకరణ చేసినట్లు తెలిపారు.21 కేజీల విభూది,21 కేజీల పసుపు కుంకుమతో ప్రత్యేకంగా అభిషేకాలు,అర్చనలు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనా చార్యులు,శ్రీహర్షలు తెలిపారు.శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో రోహిణి హాస్పిటల్ ఎండి డాక్టర్ బుచ్చిరెడ్డి,జిల్లా జడ్జి వెంకట నాగవల్లి ప్రసన్న,పటాన్ చెరువు తహాసిల్దార్ సుస్మిత శెట్టి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు.తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారని,మంగళవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చినట్లు పేర్కొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాబురావు,వీరరావు,కొత్తగట్టు రాజేందర్ పాల్గొన్నారు.

### గుడుంబా తయారీ..అమ్మకం..

# రవాణా చేస్తే పీడీ యాక్ట్

**మొగిలిచర్లలో ఓవ్యక్తి పై పీడీ యాక్ట్ కేసు నమోదు**

**పరకాల ఎక్సైజ్ సీఐ - పి.తాతాజీ**

**పరకాల ఎక్సైజ్ అధికారులను అభినందించిన డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు**



గీసుగొండ జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య): గుడుంబా అమ్మకం ,రవాణా, తయారు చేస్తే పిడి యాక్ట్ కేసు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ తాతాజీ హెచ్చరించారు.ఈ సందర్భం గా సీఐ తాతాజీ మాట్లాడుతూ పర కాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల కు చెందిన ధరావత్ ధన్ సింగ్ పదేపదే గుడుంబా నేరాలకు పాల్పడుతుండటంతో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు,రూరల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ ల ఆదేశాల మేరకు అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్ ఆదేశాలమేరకు పీడీయాక్ట్ నమోదు చేసినట్లు తెలిపారు.వరంగల్ కలెక్టర్ డా.సత్య శారద ఉత్తర్వు ల మేరకు ముద్దాయిని 2024 నవంబర్ 25 న చెర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించామని, ముద్దాయి భార్యతో పాటు ముద్దాయిని పీడీ చట్టం క్రింద నిర్బంధించడంను సవాలు చేస్తూ హైకోర్టు కు పిటిషన్ పెట్టుకోగా,ప్రమాదకరమైన గుడుంబా కేసుల్లో పీడీ చట్టం క్రింద నిర్బంధించడం సబబేనని కోర్ట్ తీర్పునిచ్చినట్లు తెలిపారు.కాగా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు,వరంగల్ రూరల్ సూపరింటెండ్ అరుణ్ కుమార్,అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్ లు పరకాల ఎక్సైజ్ అధికారులను అభినందించేసినట్లు సిఐ తెలిపారు.గుడుంబా తయారీ, రవాణా,అమ్మడం చేస్తున్న వారు వెంటనే మానుకోవాలని,లేని పక్షంలో ఒకటి కంటే ఎక్కువ కేసులు ఉన్నవారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ జ్యోతి,సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఉత్తమ గ్రామపంచాయతీ గుర్తింపు కోసం

# పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 24 (మేజర్ న్యూస్): ఉత్తమ గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందడానికి గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడమే కాకుండా 100 శాతం మరుగుదొడ్లను ప్రజలు వినియోగించుకునేలా గ్రామ పంచాయతీ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి స్వచ్ సర్వేక్షన్ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, గ్రామ పంచాయతీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ జి 2025 గాను వెయ్యి మార్కులకు 540 మార్కులు సాధించడానికి ఎంపీడీవోలు,





ఎంఈఓ లు, గ్రామ కార్యదర్శులు ప్రతి గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లు ఉండేటట్లు చూసుకోవాలని, ప్రతి గ్రామాన్ని, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రజలు సంచరించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలను చైతన్యం చేయడానికి గోడలపై వాల్ పెయింట్ వేయించాలని ఆదేశించారు. ఎస్ఎస్ జి 2025 సర్వే పురస్కరించుకొని జిల్లాలకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి గ్రామాన్ని మంచి పరిశుభ్రతను పాటించే విధంగా కృషి చేస్తూ అవార్డు పొందేలా చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజు, డిప్యూటీ సిఈఓ రాజు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణారావు**

**రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు**

**ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 24 (మేజర్ న్యూస్): ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ





మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, డిఎం డిసిఎస్ఓ డి. రామ్ పతి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు, హౌసింగ్ పిడి సూర్య నారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తన దుకాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 24 మేజర్ న్యూస్:ఎరువులు, విత్తన దుకాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుండి ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు నియంత్రణ, టిబి ముక్త్ భారత్, వైద్య కళాశాలల నిర్వహణ, భూ భారతి, ఎరువులు, విత్తనాలు లభ్యత తదితర అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2.34 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి లబ్ది దారులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేశామని వాటిలో లక్షకు పైగా ఇండ్లు గ్రౌండింగ్ జరిగినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని శాఖల అదికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.వన మహోత్సవంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి పట్టణంలో 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని






అన్నారు.పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలని సూచించారు.రైతులకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచాలని తెలిపారు.ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చూపాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్పీ నరేష్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఉద్యానవన శాకాధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, ఆర్డిఓ రవి తదితరులు. పాల్గొన్నారు.




## ఈనెల 26వ తేదీ నాటికి పీవీ విజ్ఞాన కేంద్రం పనులను పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

భీమదేవరపల్లి, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య: పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తూ ఈనెల 26వ తేదీ సాయంత్రం నాటికి పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పీవీ విజ్ఞాన కేంద్రంలో తుది దశకు చేరుకున్న మ్యూజియం, అంపి థియేటర్, ఆర్ట్ గ్యాలరీ, ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను పర్యాటక, డిఆర్డిఏ, ఇతర శాఖల అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రాంగణంలో మొక్కలను నాటాలని, గ్రీనరీని సిద్ధం చేయాలన్నారు. అనంతరం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు కలెక్టర్ సమాధానమిచ్చారు. తహసిల్దార్ ల ద్వారా లబ్ధిదారులకు ఇసుక కూపన్లను అందిస్తున్నామని, ఇసుక తీసుకునే లబ్ధిదారులు నలుగురైదుగురు ఒకేసారి తెచ్చుకున్నట్లయితే తక్కువ ఖర్చులో వస్తుందన్నారు. విజ్ఞాన కేంద్రం ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, స్థానికులతో కలిసి మొక్కను నాటారు. కలెక్టర్ వెంట గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పర్యాటక శాఖ అధికారులు ధనరాజ్, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, సంబంధిత శాఖ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి




జనగామ అర్బన్, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కోండా సురేఖ హాజరైనారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె. రామ కృష్ణా రావు**

**ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి**

**రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు**

**లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు**


**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**

ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్



కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. అన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. ప్రతీ మండలం లో కనీసం రెండు ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రజా ప్రతినిధులు, అధికారులతో మొక్కలు నాటించాలన్నారు .సీజనల్ వ్యాధులు ప్రబలకుండ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సబ్ సెంటర్ వారీగా సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవలిసిన చర్యలను వివరించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ, మున్సిపాలిటీ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు . పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించి పక్కాగా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు . భూ భారతి సదస్సు లలో వచ్చిన దరఖాస్తు లను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. వీసీ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డివో లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి



జనగామ అర్బన్, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె .రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కోండా సురేఖ హాజరైనారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని తెలిపారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు.

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె .రామ కృష్ణా రావు**

**ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు**

**లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**

ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.



డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఈజిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, కూడా, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇతర శాఖల సమన్వయంతోజిల్లాలో 23 లక్షలు ప్లాంటేషన్ లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. రాష్ట్ర మంత్రులు, జిల్లా పర్యటన సందర్భంగా ప్లాంటేషన్కు స్థలాలను గుర్తించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. వానాకాలం సీజన్ లో ఎరువుల డిమాండ్ కు అనుగుణంగా గతంలో ఐదు వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేయగా, ఈ సీజన్ కు సంబంధించి 6 వేల వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉందన్నారు, ఆయిల్ ఫామ్ నాలుగు వేల ఎకరాలు, 13 వందల ఎకరాలను ప్లాంటేషన్ ఏర్పరచడం జరిగిందన్నారు. సమావేశంలో జిడబ్ల్యుఎంసి కమిషనర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లిలో రైతు భరోసా విజయోత్సవం



మల్లంపల్లి, జూన్24 (మేజర్ న్యూస్ సూర్య) : ఖరీఫ్ పెట్టుబడి సాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడాన్ని హర్షిస్తూ మల్లంపల్లి రైతు వేదికలో రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి, విద్యుత్ శాఖ అధికారులు, ఏఈఓలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం విజవంతంగా నిర్వహించబడిందని అధికారులు తెలిపారు.



## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ప్రాధాన్యత రంగాలల్లో రుణాల పంపిణీ మరింత పెంచాలి**

**బ్యాంకర్లతో డీసీసీ డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించిన కలెక్టర్**

వరంగల్, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ స్వయం ఉపాధి పథకాల అమలు, రుణాల మంజూరు, గత త్రైమాసికంలో సాధించిన ప్రగతిపై బ్యాంకులు, ప్రభుత్వ శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ ద్వారా 2025-26 సంవత్సరానికి సంబంధించి వరంగల్ జిల్లా అన్నువల్ క్రెడిట్ ప్లాన్ కింద రూ.9274.25 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వం యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంపొందించేందుకు కృషి చేస్తున్నదని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల ఏర్పాటులో సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బ్యాంకింగ్ సేవలు తగ్గకుండా చూడాలని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో





ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ.3653 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను రూ. 1486 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను రూ. 5347 కోట్లు అందించినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను రూ. 868 కోట్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. 28354 పరిశ్రమ యూనిట్లకు 288 కోట్లు ముద్ర రుణాలు అందించినట్లు పేర్కొన్నారు.532 విద్యార్థులకు రూ .47 కోట్ల విద్యా రుణాలు అందించినట్లు తెలిపారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల పథకం క్రింద 90 యూనిట్లకు గాను రూ. 126 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పీఎం ఈజిపి, పీఎంఎఫ్ఎంఈ, స్టాండ్ అప్ ఇండియా, నిర్ధేశిత లక్ష్యాలను సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. సామాజిక భద్రత పథకంలో భాగంగా పి ఎం జీవన్ జ్యోతి పథకంలో నామినికి రూ 2 లక్షల యూబీ ఐ వరంగల్ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు ఆర్ హెచ్ కమలాకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, నాబార్డ్ ఏజీఎం చైతన్య రవి, బ్యాంకర్ రవి , వ్యవసాయ అధికారి అనురాధ , పశు సంవర్ధక శాఖ బాలకృష్ణ , జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ తో ఏండీ గోస

### వ్యవసాయ సీజన్ లో రైతులకు, ఖాతాదారులకు తప్పని తిప్పలు
### అరకొర సిబ్బంది అసౌకర్యాలకు నిలయంగా బ్యాంక్ నిర్వహణ
### ఆన్ లైన్ సేవలు లేవంటూ మేనేజర్ దాటవేత
### మూడు గంటలకే బ్యాంకు మూసివేత
### సిబ్బంది తీరుతోమహిళా సంఘాలకు తప్పని కష్టాలు
### బ్యాంకు నిర్వహణపై అసహనం వ్యక్తం చేస్తున్న ఖాతాదారులు
### బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




గణపురం,జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య: యూనియన్ బ్యాంకు అస్తవ్యస్త సేవలతో అరి గోస పడుతున్నామని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఆన్ లైన్ సేవలు అందుబాటులో లేవని ఏకంగా 3 గంటలకే బ్యాంకు మూసివేశారు. సుమారు 10 వేల కు పైగా ఖాతాదారులున్న యూనియన్ బ్యాంక్ లో అరకొర సిబ్బంది అసౌకర్యాలతో అవస్థలు పడాల్సి వస్తుంది. వ్యవసాయ సీజన్ తో పాటు ఎరువుల కొనుగోలు తమ పిల్లలచదువుల కోసం బ్యాంకులో ఉన్న డబ్బులు డ్రా చేసేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ఖాతాదారులకు సరైన సేవలు అందకపోవడంతో బ్యాంకు ముందు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వస్తుంది. తమ డబ్బులు బ్యాంకులో దాచుకున్న తమ అవసరానికి అందడం లేదని ఆన్ లైన్ పేరు చెప్పి ఖాతాదారులను అవస్థల పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు మేనేజర్ తో సహా సిబ్బంది బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుండడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వ్యవసాయ సీజన్ పూర్తయి రైతుల ఖాతాల్లోకి దాన్యం డబ్బులతో పాటు రైతు భరోసా డబ్బులు జమవుతున్నాయి. ఈ క్రమంలో పెద్ద ఎత్తున ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులో ఉన్న డబ్బులు డ్రా చేసేందుకు వెళితే ఒకరోజు కేవలం 20, వేలు మాత్రమే ఇస్తామని బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు దీంతో రైతులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. యూనియన్ బ్యాంకు లో ఖాతా తీసుకున్న ఖాతాదారులకు నగదు జమ, నగదు బదిలీ, నగదును తీసుకునే క్రమంలో ఆన్ లైన్ పనిచేయడం లేదని, విద్యుత్ సరఫరా లేదని, సిగ్నల్ రావడం లేదని యూనియన్ బ్యాంక్ సిబ్బంది. ఇబ్బందుల పాలు చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని సుమారు 600 మహిళా సంఘాలకు కూడా ఇక్కడే ఖాతాలు ఉండడంతో చెల్లింపు లావాదేవీల విషయంలో కూడా సంఘాల సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖాతాదారుల అవసరాలకు సరిపడా బ్యాంకును విస్తరించకపోవడంతో పాటు అదనపు కౌంటర్లు లేకపోవడం వల్ల సరైన సేవలు అందడం లేదు. బ్యాంకులో పనిచేస్తున్న సిబ్బందిని ఖాతా పుస్తకంలో ప్రింట్ అడిగితే ప్రింటర్ పనిచేయడం లేదని కొత్త ప్రింటర్ తీసుకొచ్చామని చెబుతూ దాటవేస్తున్నారు. ప్రింటర్ వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు ప్రింటర్ వినియోగదారులకు,ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకురాకపోవడం ప్రింట్ కావాలని అడిగితే స్టేట్మెంట్ ఇస్తామని,స్టేట్మెంట్ కూడా రెండు మూడు నెలలకు సంబంధించిన సమాచారం మాత్రమే ఇస్తూ ఖాతాదారులను మహిళా సంఘాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్ సిబ్బంది పని తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. యూనియన్ బ్యాంకు లో పనిచేసే సిబ్బంది ఖాతాదారుల విషయంలో దురుసుగా ప్రవర్తిస్తున్నారు నగదు జమ చేసే కౌంటర్, నగదు విత్ డ్రా లు చేసే కౌంటర్ వేరువేరుగా లేకుండా ఒకే కౌంటర్ లో లావాదేవీలు జరపడం వల్ల యూనియన్ బ్యాంకు లోని ఖాతాదారులకు ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మహిళా సంఘాల విషయంలో వారికి కావలసిన కౌంటర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బ్యాంకు మేనేజర్ సిబ్బంది తీరుపై ఉన్నతాధికారులు విచారణ జరిపి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## డ్రగ్స్ రహిత వరంగల్ కమిషనరేట్
# మనందరి లక్ష్యం
### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య: డ్రగ్స్ రహిత వరంగల్ పోలీస్ కమిషనరేట్గా గుర్తింపు సాధించడమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపు నిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని డ్రగ్స్ వ్యతిరేకంగా , ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అవిష్కరించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను ఈ సమాజం నుండి తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడంతో పాటు పోలీసులుకు పూర్తి సహకారం అందించాలన్నారు. వారోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం ద్వారా నష్టాలపై ప్రజలకు పోలీసుల వివరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల్లో ఈ డ్రగ్స్పై అవగాహన కల్పించడంతో పాటు, ర్యాలీలు, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైన మత్తు పదార్థాలు విక్రయించిన , వినియోగించిన తక్షణమే 8712584473 నంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమములో అదనపు డిసిపి రవి, సిసిఆర్బి ఎసిపి డేవిడ్రాజు, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### సి ఎస్ కె. రామకృష్ణారావు
### ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన సీఎస్

వరంగల్ , జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరైనారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా గ్రామీణ అభివృద్ధి, కూడా, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలో 31 లక్షలు ప్లాంటేషన్ లక్ష్యంగా నిర్దేశించి,




దానికనుగుణంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 57850 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని, 25166 దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు, 1074 దరఖాస్తులకు నోటీసులు జారీ చేశామని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అందుకు చుట్టుపక్కల జిల్లాల నుంచి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి కి డెంగ్యూ మలేరియా పేషెంట్స్ ఎక్కువగా వస్తుంటారని తెలిపారు. అట్టి పేషంట్ లొకేషన్ మ్యాపింగ్ చేయడం వలన ఆయా జిల్లా కలెక్టర్లకు సమాచారం ఇస్తూ సీజనల్ వ్యాధులను అరికట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఈ విధంగా చేయడం వలన చాలా వరకు డెంగ్యూ , మలేరియా వ్యాధులను అరికట్ట గలిగామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. టిబి ముక్తి భారత్ ద్వారా టిబి, హెచ్ఐవి, ఆల్కహాల్ స్మోకింగ్ తదితర వ్యాధి గ్రస్తుల సంఖ్య 1.56 లక్షలు కాగా, ఈ అంశం పై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్మూలించుటకు కృషి చేస్తామన్నారు. మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ లో కేఎంసీ, రీజనల్ ఐ హాస్పిటల్, నర్సంపేట , ఎంజిఎం ఆసుపత్రులు ఉన్నాయని ఎక్కువ ఎంజిఎం మీద దృష్టి సారించి వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను నిర్మూలించుటకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ




చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని తెలిపారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పని సరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డి ఆర్ వో విజయ లక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి, జెడి అగ్రికల్చర్ అనురాధ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు, సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఎరువుల విక్రయాలు సాఫీగా నిర్వహించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ములుకనూరు ఎరువుల గోదాం ను పరిశీలించిన కలెక్టర్**

భీమదేవరపల్లి, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య: ఎరువుల విక్రయాలను సాఫీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదాం ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. గోదాం లోని ఎరువుల బస్తాలు, యూరియా బస్తాలు, ఇతర ఎరువులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఎరువులకు సంబంధించిన క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్ ఇప్పటివరకు ఈ సీజన్లో ఎంత ఎరువులు అమ్ముడయ్యాయని, ఇంకా ఎంత మొత్తం స్టాక్ ఉందని, నిర్వహణ చేస్తున్న తీరు, గత సంవత్సరంలో ఎరువుల క్రయ విక్రయాలు, ఈ గోదాం నుండి ఎరువులను ఎక్కడెక్కడికి తీసుకెళ్తారని వివరాలను వ్యవసాయ అధికారులతో పాటు గోదాం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సీజన్ లో ఎరువుల విక్రయాలు సాఫీగా నిర్వహించాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దేవాదుల ఎత్తిపోతల పనులు త్వరగా పూర్తి చేయాలి

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జనగామ అర్బన్, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య: దేవాదుల ఎత్తిపోతల పనులు త్వరగా పూర్తిచేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం దేవాదుల ఎత్తిపోతల పనుల ప్రగతి పైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పనులు వేగవంతం కావాలన్నారు. అశ్వరావుపేట కుడి ప్రధాన కాలువ పనులను నెల రోజులలో పూర్తి చేయాలన్నారు . మొత్తం 20 డిస్ట్రిబ్యూటరీస్ తో పాటు సబ్ మైనర్స్ లో కూడా సిల్ట్ రిమూవల్, జంగల్ క్లియర్ చేయాలని, అశ్వరావుపల్లి కుడి కాలువ చాలా ప్రధానమైనదని తెలిపారు. ఆశించిన స్థాయిలో పనులు జరగాలన్నారు. ఒక్క 20 ఎల్ కిందనే 14వేల ఆయకట్టు ఉందని, నెల రోజుల్లో 1 ఎల్ నుండి 20 ఎల్ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ లో 10డిస్ట్రిబ్యూటరీస్ ఉన్నాయని, 1 ఎల్ ఉప్పుగల్, తిమ్మంపేట అలాగే 2 ఎల్ సముద్రాల, నారాయణపురం, సూరారం వరకు సిల్ట్ రిమూవల్ చేయాలన్నారు. 4 ఎల్ లో కూడా సిల్ట్ రిమూవల్ చేయాలని పేర్కొన్నారు.4 ఎల్ లో షెటర్ పెట్టలన్నారు. నవాబ్





పేట అప్రోచ్ ఛానల్ క్లిన్ చేయాలన్నారు .ప్యాకేజి 1,2,3లను వెంటనే పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అన్నారు. పంపు హౌస్ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు.మల్లన్న గండి కుడి ప్రధాన కాలువ ద్వారా ఈ సీజన్ లో నీరు ఇవ్వాలని, దేవాదుల పేస్ 1,2,3లలో పూర్తి స్థాయిలో పంపింగ్ చేయాలన్నారు. సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ లో లిఫ్ట్ చేయడానికి సరిపోను నీటి లభ్యత ఉందని,పంపు హౌస్ ల మెయింటనెన్స్ ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలన్నారు .డిమాండ్ కు ముందే పంపింగ్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ముందుగానే రిజర్వాయర్లు నింపి పెట్టుకోవాలన్నారు. ధర్మసాగర్ నుండి నీటి డిస్ట్రిబ్యూషన్ పై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ధర్మసాగర్, ఘనపూర్, నవాబ్ పేట, అశ్వరావుపల్లి రిజర్వాయర్లను 20రోజుల్లో నింపాలని, ధర్మసాగర్ నార్త్, సౌత్ కెనాల్స్ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు చేరాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పెషల్ డ్రైవ్ గా చేపట్టిన తక్కువ ఖర్చు తో ఇంకుడు గుంతల నిర్మాణం కి సంబందించిన పోస్టర్ ని ఆవిష్కరించి, అట్టి ఇంకుడు గుంత నిర్మాణాన్ని కలెక్టరెట్ నుండి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారభించారు. సమావేశం లో ఇరిగేషన్ సి ఈ అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, ఘనపూర్ ఏఎంసి చైర్మన్ లావణ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డీవో లు, ఇరిగేషన్ శాఖ అధికారులు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**మెడికల్ కాలేజీ పనులను వేగంగా పూర్తి చేయాలి**

**షిఫ్టులవారీగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. మొహబ్బత్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్పిటల్ లోని మెడికల్, ఫీవర్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడికల్ కేర్, పిరియాడిటిక్ , జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న పేషెంట్ ద్రవిడ్, ఆలన సెంటర్ లో క్యాన్సర్ పేషెంట్లు, ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్, హోమ్ కేర్ లు తదితరులతో మాట్లాడారు వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి వేగంగా వైద్యం అందించాలని సూచించారు. హాస్పటల్లో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,







పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్, మెడికల్ కాలేజ్ స్థితిగతులను తెలుసుకున్నారు. పనులను వేగంగా పూర్తి చేయాలని అందుకు ప్రతినిత్యం కాంట్రాక్టర్లు సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పేషెంట్లకు నిత్యం వైద్య సేవలు అందిస్తూ షిఫ్టులవారీగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు.కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో 78, 347 మంది రైతుల ఖాతాల్లో 96.63 కోట్లు జమ

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 24 (మేజర్ న్యూస్): రైతు భరోసా పథకం కింద మంగళవారం నాటికి జిల్లాలోని 78, 347 మంది రైతుల ఖాతాల్లో 96 కొట్ల 63 లక్షల రూపాయలు నేరుగా జమ అయినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కింద ఈ నిధులు పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సాయంతో రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలు తీర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కావడం వల్ల పారదర్శకత సాధ్యమైందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన స్పష్టం చేశారు.

### ఎమ్మార్పీఎస్ నాచారం అధ్యక్షులుగా ఇస్నపు అనీల్



మల్హార్, జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని నాచారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని జిల్లా ఇంచార్జీ రుద్రారపు రామచంద్రం, మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, యువసేన మండల అధ్యక్షులు బండ రఘు ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నాచారం గ్రామ అధ్యక్షులుగా ఇస్నపు అనీల్ మాదిగ, ప్రదాన కార్యదర్శిగా ఇస్నపు నరేష్ మాదిగ, ఉపాధ్యక్షులు కన్నూరి అంజి, దొగ్గల యోగి మాదిగ, సహాయ కార్యదర్శి బండారి శ్రీకాంత్ మాదిగ, కోశాధికారి ఇస్నపు కిరణ్ మాదిగ, కార్యవర్గ సభ్యులు గౌరవాధ్యక్షులు కుమ్మరి సదయ్య మాదిగ, కార్యవర్గ సభ్యులు దుగ్యాల సునీల్ మాదిగ, ఇస్నపు శంకర్, బండారి క్రాంతి, కన్నూరు అశోక్, దుగ్యాల సంపత్, కన్నూరి సురేష్, కన్నూరి సతీష్, బండారు దేవేందర్, కన్నూర్ శంకర్, ఇస్నపు అన్వేష్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి : హౌసింగ్ ఏఈ



చెన్నరావుపేట,జూన్ 24,మేజర్ న్యూస్ సూర్య : లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని 400 -600 చదరపు అడుగులు మాత్రమే కట్టాలని ప్రభుత్వ నిబంధనలను పాటించాలని హౌసింగ్ ఏఈ అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ.లబ్ధిదారులు బెడ్ లెవెల్ త్వరగా పూర్తి చేస్తే వారి ఖాతాలో ఒక లక్ష రూపాయలు జమ అవుతాయని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ కోరే కుమారస్వామి, మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ, మెంతుల రమేష్, కొల విజయ్, కందిక సునీల్, పంచాయతీ సెక్రెటరీ సురేష్, ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ ఆలయ భూమిని

# కబ్జా కోరల నుండి రక్షించాలి

### శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి



ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 24 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయ భూమిని కబ్జా నుండి రక్షించాలని శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యులు వేడుకుంటున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గడ్డ 409/ఏ/అ, 409/ఏ/ఆ సర్వే నెంబర్ లలో గల 1 ఎకరం 1 గుంట (1.01 ఎకరాలు) శ్రీ హనుమాన్ ఆలయానికి చెందినదిగా అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1966 లోనే ప్రకటించి, పహాణీ లో అప్పటి ఆలయ అర్చకులు ముడుంబ సుదర్శన్ రావు, ముడుంబ శింగరా చారిల పేరుపై దేవర యినాంగా ఆలయ నిర్వాహణ, రోజువారీ కైంకర్యాల కోసం కేటాయించడం జరిగింది. కాలక్రమేణా భూమిపై అనుభవదారులుగా ఉన్న సుదర్శన్ రావు - శింగరాచారి వారసులను అనుభవదారులుగా చేర్చుతూ పహాణి రికార్డులలో పొందుపరిచారు. 2008లో ఇట్టి ఆలయ ఇనం భూమినీ అనుభవదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు 500 గజాలు రోడ్ కొరకు విక్రయిస్తుండగా, శ్రీ హనుమాన్ ఆలయ అభివృద్ధి కమిటీ అడ్డుకొని ములుగు తహశీల్దార్, సబ్-కలెక్టర్ లకు మెమోరాండాలను సమర్పించడం జరిగింది. దీనికి స్పందించిన అప్పటి ములుగు డివిజన్ సబ్-కలెక్టర్ జి. సువర్ణా పాండా దాస్ 25 నవంబర్ 2008న పూర్తి నివేదికను అందజేయాలని, వెంటనే చర్యలను తీసుకోవాలని సూచిస్తూ ములుగు తహశీల్దార్ కు నిర్దేశించడం జరిగింది. దానితో ఆనాడు ఆలయ భూమి భూబకాసురుల నుండి కాపాడబడింది. నేటికీ ఆ భూమి దేవర యినాం గా రికార్డులలో పొందుపరచబడి ఉంది. నేడు తాత్కాలికంగా బస్సు షెడ్ నిర్మించడమనే సాకుతో అట్టి ఆలయ భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్న దరిమిలా ఆ గుడి భూమిని అందరం రక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆలయ భూమి



పరిరక్షణ సమితి సభ్యులు కోరారు. అధికారులే దగ్గరుండి గుడి మాన్యాన్ని అప్పనంగా బస్ షెల్టర్ నిర్మాణానికి పూనుకున్నారంటే ఆలయ భూములకు పరిరక్షణ లేదని అర్థమవుతున్నది. ములుగు జిల్లా కేంద్రంలో ఎన్నో, ఎన్నెన్నో బీడు పడిన భూములు ఉన్న కూడా ఆలయానికి ఇనాం ఇచ్చిన భూమి ని బస్టాండ్ నిర్మాణం కోసం అధికారులు ఎందుకు ఎంచుకున్నారు అర్థం కావడం లేదని సమితి సభ్యులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా తాత్కాలిక బస్సు షెడ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, లేని పక్షంలో శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టవలిసి వస్తుందని శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి ఇంచార్జి డా.సుతారి సతీష్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



తాడ్వాయి జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రిలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దనుసరి అనసూయ సీతక్క,తుమ్మల నాగేశ్వరావుల చిత్రపటాలకు మంగళవారం రైతులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల కమిటీ అధ్యక్షుడు బోల్లు దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని,ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచ తప్పకుండా పాటిస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా అందజేశామని వివరించారు. అనంతరం రైతు వేదికలో రైతులతో కలిసి సీఎం ప్రసంగాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో మేడారం జాతర చైర్మన్ ఆరెం లచ్చు పటేల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మాజీ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య,నాయకులు ఇరప సునీల్,జైపాల్ రెడ్డి,సిద్ది రెడ్డి,జగదీష్ ,పీరీల వెంకన్న , గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేందర్,భూపతి జనార్ధన్, కొర్నిబేల్లి సావిత్రి,పాటు వివిధ గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు




ఏటూరునాగారం. జూన్ 24.మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూర్ నాగారం టి ఎస్ కే సి ( తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్) విభాగంలో శిక్షణ పొందిన డిగ్రీ కళాశాల విద్యార్థులకు తేదీ19-06-2025 న టాస్క్ విభాగం, ములుగులో నిర్వహించిన జాబ్ మేళాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం విద్యార్థులు వివిధ కంపెనీలలో 10 మంది విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికై అపాయింట్మెంట్ లెటర్స్ పొంది ఉద్యోగాల్లో జాయిన్ కావడం జరిగింది. అట్టి విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక ప్రశంసించటం జరిగింది. అలాగే టి ఎస్ కే సి కోఆర్డినేటర్ కనీస్ ఫాతిమా, మెంటార్ హెచ్. రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి, భాస్కర్, సుమలత, జీవవేణి, అభిలాష్ తదితర అధ్యాపకులు కూడా ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ప్రశంసించారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



## చీఫ్ ఇంజనీర్ రాజ్ చౌహాన్

రాయపర్తి,జూన్ 24(మేజర్ న్యూస్ సూర్య):వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ లక్ష్యమని చీఫ్ ఇంజనీర్ రాజ్ చౌహాన్ అన్నారు మంగళవారం మండలంలోని సన్నూరు గ్రామ సబ్ స్టేషన్ నుండి ఊకల్ సబ్ స్టేషన్ వరకు కొత్తగా నిర్మించిన 33 కెవి లైన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లో అంతరాయాలను నివారించడానికి కొత్తగా 33 కెవి ఇంటర్ లింకింగ్ లైను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సన్నూరు, ఊకల్ గ్రామాల సబ్ స్టేషన్ లలో విద్యుత్ అంతరాయాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా కొరకు సబ్ స్టేషన్, కొత్త లైన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ఫార్మర్ 5 ఆఅ సంపూర్ణ మరమ్మత్తులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ ఇంజనీర్ గౌతమ్ రెడ్డి,ఆపరేషన్ డిఇ బిక్షపతి, కన్స్ట్రక్షన్ డిఇ హరి జి నాయక్,ఏఈ కన్స్ట్రక్షన్ రాజశేఖర్, ఏఈ రవళి,తదితరులు పాల్గొన్నారు.



## కాటారం సబ్ పోస్ట్ మాస్టర్ గా ములుకల్లా మధూకర్

కాటారం, జూన్ 24, మేజర్ సూర్య న్యూస్: కాటారం సబ్ పోస్ట్ మాస్టర్ గా ములకల్ల మధూకర్ మంగళవారం పదవి భాద్యతలు స్వీకరించారు. తపాలా కార్యాలయంలో గతంలో పనిచేసిన రజిని కుమార్ బదిలీపై పెద్ద పల్లి కి వెళ్లారు. ఈ స్థానంలో కొత్త పోస్ట్ మాస్టర్ గా కాటారాం మండలం గంగారం గ్రామానికి చెందిన మధుకర్ విధులు చేరారు. మధుకర్ తపాల శాఖలో అంచలంచెలుగా అనేక పదవులు పొందుతూ పెద్దపల్లి, మంథని ,సుల్తానాబాద్ ప్రాంతంలో పనిచేసే బదిలీపై తన సొంత మండలం అయిన కాటారంలో పోస్టుమాస్టర్ గా విధుల్లో చేరారు. ఈ ప్రాంత వాసి కావడం వలన ప్రజలతో మంచి అనుబంధాలు కలిగి ఉండి విధులు రాణించాలని ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ సేవ చేయాలని, కిందిస్థాయి ఉద్యోగులు, ప్రజలు వేడుకుంటున్నారు . పదవి బాధ్యతలు చేపట్టిన మధుకర్ ను తపాల శాఖ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలకు ముఖ ద్వారా బోర్డు బహూకరణ

చిట్యాల, జూన్ 24 మేజర్ న్యూస్: మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, సుమారు రూ. 25 వేల విలువైన నేమ్ బోర్డును పాఠశాల ముఖ ద్వారంలో ఏర్పాటు చేశారు. 2023 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు అందజేసిన ముఖ ద్వారా బోర్డును మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరుకొప్పుల కావ్య, మాజీ ఎంపీటీసీ జంబుల తిరుపతి, జంబుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, నాయకులు దొంతి రాంరెడ్డి, పోలోజు సంతోష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, పూర్వ విద్యార్థులు మేదరి సునీల్, ఆకుల శ్రీనివాస్, తాళ్ల కిరణ్ మాషబోయిన రమేష్, కొమ్ము అశోక్, అంబీర నర్సింగరావు, బుస కుమార్, కోరుకొప్పుల అశోక్, బైరి రాజు, ఎలగొండ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




## మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు



చిట్యాల, జూన్ 24 మేజర్ న్యూస్: రోడ్డుపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వానరం మృతి చెందగా మంగళవారం మండల కేంద్రంలోని గ్రామస్తులు ఆ వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు. మంగళ వారం ఉదయం మండల కేంద్రంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వానరం మృతి చెందగా గమనించిన గ్రామస్తులు వల్లాల ప్రవీణ్ కుమార్, బండి రాజు, గోల్కొండ అజయ్ లు ఆ వానర మృత దేహాన్ని చలి వాగు ప్రాంతానికి తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసం చేసినందుకు సంబరాలా..!

## మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి



తాడ్వాయి జూన్ 24మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ రైతు సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూనాడు కెసిఆర్ నాట్లకు నాట్లకు రైతుబంధు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఓట్లకు ఓట్లకు రైతు భరోసా ఇస్తుండు..ఎన్నికలప్పుడే రైతులు, గుర్తొస్తారా.. అని ఆయన ప్రశ్నించారు.రైతుల పేరిట సంబరాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి 18 నెలలు రైతులకు ఏం చేశారో చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.నాలుగు విడుతల రైతు భరోసా ఏగోట్టినందుకు రైతు సంబరాలా. చేసుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.మేనిఫెస్టోలో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి చివరికి సన్నవడ్లకు ఇచ్చి చేతులు దులుపుకోవడం తోపాటు సన్నా వడ్లకు కూడా బోనస్ మూడు దపాలు ఎగోట్టినందుకు సంబరాలు చేసుకోవడం రైతులను మోసం చేయడం కదా అని ప్రశ్నించారు.రైతు భరోసా పేరు మీద ఎకరానికి రూ.15000 ఇస్తానని మేనిఫెస్టోలో చెప్పి మాట మార్చి మళ్లీ రూ.12000 ఇస్తానని చెప్పి చివరికి అవి కూడా రైతులకు పూర్తిస్థాయిలో ఇవ్వనందుకు సంబరలా చేసుకోవడం రైతులు సిగ్గు పడుతున్నారని అన్నారు.రైతు కూలీలకు ఇస్తానన్న రూ.12 వేల ఏగోట్టినందుకు సంబరాలా. రైతు కూలీలను మోసం చేసినట్లు కాదని ప్రశ్నించారు.పంటలకు సాగునీరు ఇవ్వనందుకు సంబరాలా,వడగండ్ల వాన పడితే రైతులను పట్టించుకోనందుకు సంబరాలా,రైతు బీమా ప్రీమియం కట్టకుండా బీమా ఎగ్గొట్టినందుకు సంబరాలా.ఖమ్మంలో,రంగారెడ్డిలో,గద్వాల జిల్లాల రైతులకు బేడీలు వేసినందుకు సంబరాలా,గతంలో కేసీఆర్ చెట్లకు గుట్లకు ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు ఇచ్చిండు అని చెప్పి బధనం చేసి నేడు మీరిస్తున్నది ఏంటి? మిమ్మల్ని ఏమనాలి.నిజమైన రైతు బంధు కేసీఆర్ మాత్రమే.నాడు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు అంతర్జాతీయ గుర్తింపు పొందింది.రైతు బంధును అనేక ప్రపంచ సంస్థలు ప్రశంసించాయి.కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధును దేశములో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నయి, చివరికి దేశమే ఆదర్శంగా తీసుకొని ప్రధానమంత్రి కిసాన్ పేరు మీద దేశవ్యాప్తంగా ఇస్తున్న సందర్భం ఇతర రాష్ట్రాలు రైతుబంధును వివిధ పేర్లతో వారి రాష్ట్రాల్లో ఇస్తున్న నిజం కదా.రైతులను అన్ని రకాల మోసం చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాజ చంద్రం,మాజీ మండల అధ్యక్షుడు నుశెట్టి రమేష్,మండల మహిళా అధ్యక్షురాలు సోమ నాగమ్మ, తుమ్మల రాజేందర్,కొర్నిబెల్లి శేషగిరి,కొత్తూరు రోహిత్, గడదాసు దేవయ్య, బాబు,దుర్గం నవీన్,దుర్గం రవి,రామసహాయం దిలీప్ పాల్గొన్నారు.

# ఘనంగా రైతు భరోసా ఉత్సవాలు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

జఫర్ గడ్, జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల కేంద్రంలో మంగళవారం రైతు భరోసా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు రైతులందరికీ ఆమోదయోగ్యమైన వ్యవసాయ భూములకు ప్రతి ఎకరాకు రైతు భరోసా ఎకరాకు 6000 చొప్పున ప్రభుత్వం అందించిందని మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్, మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు వేదిక ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం 2 చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతు పక్షపాతిగా ఉంటూ తొమ్మిది రోజులలో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది వేల కోట్ల రూపాయలు జమ చేసిందని వారు తెలిపారు. వ్యవసాయానికి అనువైన ప్రతి ఎకరా భూమికి రైతు భరోసా నిధులు విడుదల చేయడం అభినందనీయమని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్న బోయిన బిక్షపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కోడారి కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, తాజా మాజీ సర్పంచులు సంపత్ రెడ్డి, అశోక్, కుల్ల రాజు, డాక్టర్ ఎం సోమనారాయణ, బానోత్ భాస్కర్, కన్న సోమశేఖర్, బజ్జూరి చలమయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ లో చేరిన బత్తిని శివశంకర్ గౌడ్

గణపురం రూరల్ జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో టీబీజీకేఎస్ తెలంగాణ బొగ్గు గని అనుబంధ కార్మిక సంఘం గణపురం మండల మాజీ అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. శివశంకర్ తో పాటు మాజీ యూత్ నాయకులు రామకృష్ణ గౌడ్ శ్రీకాంత్ నిఖిల్ వికాస్ గౌడ్ అరవింద్ తదితరులు పార్టీలో చేరారు.ఈ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ పాల్గొన్నారు.

## బండారుపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన



ములుగు రూరల్, జూన్ 24 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మున్సిపాలిటీ కమిషనర్ జనగం సంపత్, ఎంపీడీవో రామకృష్ణలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భానోత్ రవిచందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో లబ్ధిదారులు బిన్న అభిప్రాయాలతో అయోమయంలో ఉన్నారని, ప్రభుత్వం నిర్ణయించిన విధంగా 400 చ.గజాల నుండి 600 చ.గజాల స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. లబ్దిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి మంత్రి సీతక్క చేతుల మీదుగా గృహ ప్రవేశ వేడుకలు జరుపుకునేందుకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న, మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ దొంగరి మహేందర్, యువజన నాయకుడు గూడెపు రాకేష్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రాజరాపు ప్రతాప్ పార్థివా దేహానికి నివాళులు అర్పించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య

జఫర్ గడ్, జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజరాపు ప్రతాప్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య అన్నారు. కాజీపేట ఫాతిమా నగర్, సిద్దార్థ నగర్ లోని వారి స్వగృహానికి వెళ్లి రాజరాపు ప్రతాప్ పార్థివా దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దళిత, బహుజన వర్గాల సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోదరిగా సోల్జర్ గా పని చేయాలి

### పసర సీఐ గద్ద రవీందర్

### విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన

గోవిందరావుపేట, జూన్ 24 (మేజర్ న్యూస్ సూర్య): ప్రతి విద్యార్థి సోల్జర్ గా పని చేస్తూ మాదకాద్రవ్యాల వాడకాన్ని అడ్డుకోవాలని పసర సీఐ గద్ద రవీందర్ పిలుపునిచ్చారు. మండలంలోని చల్వాయి జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వాడడం వల్ల కలిగే అనర్థాలను, దుష్పరిమానాలను మంగళవారం వీడియో ద్వారా చూపించారు. అనంతరం డ్రగ్స్ కు నో చెప్పండి అనే సందేశాన్ని ఇవ్వడంతో పాటు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐ యాం ఆంటీ డక్ సోల్జర్ అనే సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులతో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా సే నో టు డ్రగ్స్... ఎస్ టు లైఫ్ అని నినాదాలు చేశారు. గంజాయి లాంటి మత్తు పదార్థాల రవాణాపై విద్యార్థులకు సమాచారం ఉన్నట్లయితే తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో నెంబర్ 8712670086 లేదా 1908, 100 నెంబర్ కి డయల్ చేసి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని వివరించారు. కాగా రవాణా అడ్డుకోవడంలో విద్యార్థులు ప్రముఖ పాత్ర పోషించాలని, డ్రగ్ రహిత గ్రామంగా మీ గ్రామాన్ని ఉంచుకోవాల్సిన బాధ్యత బాధ్యతగల విద్యార్థులుగా, పౌరులుగా




ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పసరా ఎస్సై అచ్చ కమలాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### రైతు నేస్తం.. రైతు సంబరాల్లో

### పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

### మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు

మల్హర్. జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తాడిచర్ల ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని రైతు వేదికలో రైతు భరోసా నిధుల జమ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ల చిత్ర పటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు పండించిన పంటలకు మద్దతు ధరను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, ఏఈఓ పృథ్వీరాజ్, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య, ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య, కేసారపు చంద్రయ్య, మాజీ వార్డ్ సభ్యులు మేనం సత్యనారాయణ, నాయకులు వెంకటేశ్వర్ రావు, బూడిద రాజసమ్మయ్య, పల్లెర్ల మధు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు మన జీవితాలను నాశనం చేస్తాయి

### పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు

దామెర సూర్య(మేజర్ న్యూస్): మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలను అరికట్టడం పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు,మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నారని,ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిర్మూలిద్దామని ప్రతిజ్ఞ చేయాలని విద్యార్థుల చేత చేయించారు. ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదనంతరం ఎస్ ఐ అశోక్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు,నోట్ బుక్స్,పెన్నులు,వాటర్ బాటిల్స్,పెన్సిల్స్ ను అందించడం అభినందించదగ్గ విషయం అన్నారు.ఎంఈవో లకావత్ రాజేష్ కుమార్ మాట్లాడుతూమాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించడం వారికి కావలసిన అవసరాలను తీర్చిన ఎస్సై అశోక్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రతి పాఠశాలలో ప్రహరీ క్లబ్ పేరిట ఇద్దరు విద్యార్థులతో కమిటీ లు ఏర్పాటు చేశామని, వారు విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారని అన్నారు.ఎస్సై కొంక అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి తాము ఉద్యోగులము అయ్యామని,ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసిన, నిష్ణాతులైన



ఉపాధ్యాయులు ఉన్నారని,విద్యార్థులు సరైన క్రమశిక్షణతో చదివి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏదైనా చేయాలనే సంకల్పంతో25వేలు విలువ చేసే స్కూల్ బ్యాగ్లు,నోట్ బుక్స్, పెన్నులు,వాటర్ బాటిల్స్,పెన్సిల్స్ లను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందింస్తున్నానని అన్నారు.ఉన్నత పాఠశాల విద్యార్థులకు త్వరలోనే వారి అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రదానోపాధ్యాయుడు సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రమ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.





# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్

రాయపర్తి, జూన్ 24(మేజర్ న్యూస్ సూర్య): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం పెట్టు బడి సాయం రైతు భరోసా అందించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే రైతుల ఆశయాలు నెరవేరుతాయని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఏకకాలంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకంగా రెండు లక్షల రుణమాఫీ చేసినా ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల ఆర్థిక అభివృద్దే ద్వేయంగా పని చేస్తుందనీ అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేసి కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ ఛైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు వల్లపు కుమార్,ఎంపీటీసీ కో-ఆర్డినేటర్ ఉల్లేంగుల యాదగిరి,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్,కంధీకట్ల రాజయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి, నంగునూరి అశోక్,ఎండీ ఉస్మాన్, చిర్ర మల్లయ్య,మాందాటి సుదర్శన్ రెడ్డి, గారే బిక్షపతి, కాంచనపల్లి వనజా రాణి మంద యాకుబ్ రెడ్డి నర్సింహ



మూర్తి,గుగులోత్ యాకుబ్,ఎండీ గౌస్ ఖాన్,ఐత సాంబయ్య,కోతి వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



దేవరుప్పుల జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య):జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలుకు గాయమై హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పల్లా రాజేశ్వర్ రెడ్డిని మంగళవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అడిగి తెలుసుకున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో యధావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆకాంక్షించారు. మాజీ మంత్రితో పాటుగా పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి సీనియర్ పాత్రికేయులు ఈటూరి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.


### సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరాశ్రయులకు అనాథలకు అండగా నిలవాలి



జనగామ టౌన్ (సూర్య):- జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని యశ్వంతపూర్ ఎల్లమ్మ టెంపుల్ వద్ద నిరాశ్రయులకు అనాథలకు అల్పాహారం అందించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నిరంతరం అన్నదాన కార్యక్రమాలు మొక్కలు నాటడం రక్తదాన కార్యక్రమాల్లో యువతను భాగస్వాములు చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న బింగి నరసింహులు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఇప్పుడున్న యువత కూడా ముందుకు రావాలని సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరాశ్రయులకు అనాథలకు అండగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి పండుగ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్యం.....సేవే ప్రధానం




పర్వతగిరి, జూన్ 24 (మేజర్ న్యూస్ సూర్య )మండలం ఏనుగల్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ప్రజ్వల్ మెడికవర్ శరత్ ఐ హాస్పిటల్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.... నాగరాజు మాట్లాడుతూ వర్షాకాలం వస్తున్న క్రమంలో ప్రజలు గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీరు ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్ బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత కాబట్టి నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ దోమల కాటు బారిన పడకుండా రక్షించుకోవచ్చు అన్నారు. ఆయేషా మాట్లాడుతూ.... ప్రజ్వల్ సంస్థ రైతులకు కూలీలకు యువతకు అవగాహన సదస్సులు కల్పిస్తున్నామని అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవాలని పనిచేసే ప్రదేశాలలో శుభ్రమైన నీరు తాగాలని పనిచేసే ప్రదేశాలలో శానిటేషన్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు ఉచితంగా బిపి షుగర్ కంటి పరీక్షలు ఈసీజీ చేయడం జరిగింది, కంటి చూపు సరిగా లేని వారికి శరత్ ఐ హాస్పిటల్ కి తీసుకెళ్లి ఉచిత కంటి పరీక్షలు సర్జరీ చేస్తామని చెప్పడం జరిగింది. 173 మందికి ఉచిత ఓపీలు చూడడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ యాకూబ్ గీసుకొండ పియు మేనేజర్ ఆయేషా నాగరాజు, రమాదేవి ,అనిల్ ,రాజు, సంగీత ,స్వరూప ,జ్యోతి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు, మెడికవర్ హాస్పటల్ సిబ్బంది, శరత్ ఐ హాస్పిటల్స్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంకులో సిబ్బంది కొరతతో బ్యాంక్ అధికారుల అవస్థలు







-రైతు భరోసా డబ్బుల కోసం బ్యాంకులో కిక్కిరిసిన జనం.

బయ్యారం, మేజర్. న్యూస్ సూర్య జూన్ 24.తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేసింది. దీనితో మండలంలో రైతులు బ్యాంకుల వద్ద వారి ఖాతాలోని డబ్బులు తీసుకునేందుకు రైతులు బ్యాంకుల వద్ద క్యూ కట్టారు.మండలంలో 29 జీపీలు 17 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.రైతు కుటుంబాలకు సుమారుగా 22 కోట్ల రూపాయలను రైతు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం మంజూరు చేసింది.ఇంత వరకు బాగానే ఉన్నా మండల కేంద్రములోని ఎస్బిఐ బ్యాంకు వద్ద డబ్బుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వినియోగదారులు తెలిపారు. బ్యాంకులో సరిపడా సిబ్బంది లేక రైతుల ఖాతాలో డబ్బుల తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నట్లు వారు తెలిపారు.బ్యాంకులో పర్మినెంట్ సిబ్బంది నలుగురు ఉండవలసి ఉండగా బ్రాంచ్ మేనేజర్,క్యాస్ ఇంచార్జి ఇద్దరు మాత్రమే విధులు నిర్వహించడం,క్లార్క్,ఫీల్డ్ ఆఫీసర్,పోస్టులు ఖాళీగా ఉండడంతో బ్యాంకులో సిబ్బంది కొరతతో బ్యాంకు అధికారులు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.బ్యాంకుకు వచ్చిన ఖాతాదరులకు సేవలు అందించడంలో, రైతులకు డబ్బులు చెల్లించడంలో ఇబ్బందులు లేకుండా ఉండాలంటే బ్యాంకులో తగిన సిబ్బందిని నియమించి ఖాతాదరులకు అసౌకర్యం లేకుండా చూడాలని ప్రజలు బ్యాంకు ఉన్నత అధికారులను వేడుకున్నారు.

# సీఎం చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం



గూడూరు జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య): 9 రోజుల్లో 9000 కోట్లు 70 లక్షల మంది రైతన్నలకు రైతు భరోసా నిధులను జమ చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారుఈ సందర్భంగాస్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టే వెంకన్న,గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రసమల్ల యాకయ్య,మండల నాయకులు బుడిగ సతీష్,జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్, మండల కార్యదర్శి సూర గంగయ్య, జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి.

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**



బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,జూన్ 24ఆపరేషన్ కగార్ పేరుతో మారణ హోమాన్ని అపాలని మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు ప్రారంభించాలని ఉత్తర భారతంలో ఏజెన్సీలో పోలీసు బలగాలను వెనక్కి రప్పించాలని ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల కనీజసంపదను కార్పొరేట్ సంస్థలకు బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. జూన్ 25న వరంగల్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్వహించే రాష్ట్ర సదస్సుకు పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు 5 షెడ్యూల్ 6 షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు అడవులపై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు తెగ నమ్మటానికి చట్ట సవరణలు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తూన్నారన్నారు. కనీస పౌర ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కగార్ వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసులపై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేశారు.

# రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలు.





**-రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖీ.**

బయ్యారం మేజర్ న్యూస్ సూర్య జూన్ 24.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రమంతటా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతు వేదికలలోని రైతులతో రైతు భరోసా పథకంపై ముఖా-ముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం,కొత్తపేట రైతు వేదికలలో ఘనంగా నిర్వహించారు. రైతు వేదికల్లో రైతులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని పెద్దసంఖ్యలో రైతులు హాజరై ముఖ్య మంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. బయ్యారం రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాంజీ,ఎమ్ పిడీఓ విజయలక్ష్మి,గంధంపల్లి కొత్తపేట రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో బయ్యారం మండల తహశీల్దార్ సిహెచ్.నాగరాజు,ఆర్ఐ సాయి సందీప్,ఏఈఓ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,సూరం సుధాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి,కారుబోతుల రామ్మూర్తి,గట్టు శ్రీనివాస్, బోడా సాయి క్రిష్ణ, సపవత్ రాందాస్,ఇస్మాయిల్,రైతులు కండేపూనేని సుధాకర్,చల్లా క్రిష్ణ,చాట్ల పాపారావు,బురా శంకర్,భూక్యా బాలకిషన్,బూర శ్రీను,పెన్గొండ పుల్లయ్య,పుల్లూరి బాలరాజు,ధారా రఘుపతి,గుర్రం అన్నపూర్ణ, భర్మవత్ పద్మ రైతాంగం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదలకు మేలు



**- పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ లు ఎన్ని గ్రామాలకు ఇచ్చారో......**

**- నేడు నిరుపేద పక్షాన కాంగ్రెస్ పార్టీ**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దోజు మురళీకృష్ణ**

మరిపెడ,జూన్ 24,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేద కుటుంబాలకు మేలు జరుగుతుందని గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందలేదన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ హయాంలో నిరుపేద లబ్ధిదారులకు గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మద్దోజు మురళీకృష్ణ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన ఆనాడు కొట్లాడింది కాంగ్రెస్ పార్టీ అని నేడు పేదల పక్షాన నిలబడి పేద కుటుంబాన్ని ధనిక కుటుంబలుగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని,గత పాలనలో అందని రేషన్ కార్డులు కాంగ్రెస్ పాలనలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీకి అండగా నిలబడాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో పార్టీ పిలుపు మేరకు ప్రత్యేక కార్యకర్తలు పనిచేయాలని గ్రామాలలో పార్టీ ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు మద్దోజు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు వెంకన్న,మోర సైదులు,చింతోజు ధనమ్మ, నావిల సావిత్రి,బేతమల్ల శీను,బొడ్డు వీరన్న,బంటు వీరభద్రం,ఉల్లోజు జానయ్య, చలమల్ల మహేష్,అలవాల మల్లయ్య,గోరంట్ల అవిల మల్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బొందుగుల కొండయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు



దేవరుప్పుల జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొందుగుల కొండయ్య ప్రమాదవశాత్తు మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు బస్వ మల్లేశం గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ మండల అధికార ప్రతినిధి సుడిగాల హనుమంతు మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నాగేష్ సీనియర్ నాయకులు జేరుపోతుల సాయిలు దుబ్బాక రత్నాకర్ రెడ్డి నక్క రమేష్ కాశబోయిన మల్లేష్ కత్తుల సుధాకర్ సులుగూరి మహేష్ రాజ్ కుమార్ గ్రామ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు.

## దుద్దిళ్ళ శ్రీను బాబు కు సన్మానం





కమలాపూర్ జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య :- నూతన టీపీసీసీ సెక్రటరీగా నియమితులైన దుద్దిళ్ళ శ్రీను బాబు మొదటి సారిగా మంగళవారం హనుమకొండ లోని రాంనగర్ శ్రీ భువనేశ్వరి దేవాలయం కు విచ్చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, మండల సీనియర్ నాయకులు విష్ణుదాసు వంశీధర్ రావు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. టీపీసిసి కార్యదర్శిగా పార్టీ ఇచ్చిన బాధ్యతలను వమ్ము చేయకుండా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆశిస్తున్నట్లు విష్ణుదాసు వంశీధర్ రావు అన్నారు. నిరంతరం ప్రజలలో ఉండే నాయకుడికి అధిష్టానం కార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వడం సంతోషకరం అన్నారు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడే దుద్దిళ్ళ కుటుంబం పై ఆ దేవుడి ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.

## అర్హులైన వారికి అందుబాటులో ఆదర్శ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు-.ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు



నెల్లికుదురు జూన్ 24 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ కళాశాలలో అర్హులైన విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ ఉపేందర్ రావుబుధవారం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూప్రభుత్వ మోడల్ జూనియర్ కాలేజీలోమొదటి సంవత్సరం కొరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారుచేసుకొని వారుఅందరూ అర్హులేననిఅన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఉన్నదని,అదేవిధంగా ఆదర్శ పాఠశాలలో 6,7 తరగతులలోమిగిలి ఉన్న సీట్లలో అడ్మిషన్ల కొరకు బుధ గురు శుక్ర శనివారాలలో సంప్రదించాలని అన్నారు.ఈ అవకాశాన్ని అవసరం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం చేస్తూ ఇరాన్ పై చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలి




### ఎం సి పి ఐ (యు) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి

గూడూరు జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య): అమెరికా సామ్రాజ్యవాదం చేస్తూ ఇరాన్ పై చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని ఎం సిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి అన్నారు మండలంలోని రహదారి సెంటర్లో మంగళవారం రోజు ఎంసీపీఐ(యు )పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎం సిపిఐ (యు) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి కామ్రేడ్ గోనే కుమారస్వామి, మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం ఇరాన్ పై దాడులు చేస్తూ ఆ దేశ సామాన్య ప్రజలను చంపడం దుర్మార్గమైందని ఈ మధ్యకాలంలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఎం సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలని మా పార్టీ ఆశాభావం వ్యక్తం చేస్తూ తక్షణమే అమెరికా ఇరాన్ పై చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ ,జిల్లా నాయకులు ఈసం రామయ్య, కటకంబుచ్చిరామయ్య ,గుండ గాని సత్తయ్య ,బొల్లోజు రామ్మోహన చారి ,బందెల వీరస్వామిపాల్గొన్నారు

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ





### రైతులను విస్మరించిన టిఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్కరికి రైతు భరోసా

తరిగొప్పుల జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య వానాకాలం సీజన్ పంటలకు రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా పథకం కింద ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసాను అందించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం అని గత ప్రభుత్వం రైతులను ఆదుకోలేకపోయిందని వానాకాలం సీజన్లో రైతులకు నిధులు వారి ఖాతాలో జమ అయిన సందర్భంగా తరిగొప్పుల మండలంలోని కస్టర్డ్ పరిధిలో ని రైతు వేదికలో రైతులతో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి తో రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ నేడు అప్పుల కుప్పగా తయారైదని ఈ పాపం మొత్తం టిఆర్ఎస్ పెద్దలకే చెందుతుంది సీజన్ పెట్టుబడి సాయం కోసం పైసలు లేక కోకాపేట భూములను అమ్మి వారి స్వలాభం కోసమే వాడుకున్నారు తప్ప రైతులకు పెట్టుబడి సహాయాన్ని అంతంత మాత్రమే అందించింది రైతు పేరు చెప్పి దోపిడీకి పాల్పడ్డ చరిత్ర టిఆర్ఎస్ అధినేతలదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల కోసమే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడారు ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా అందుతుందని ఇందులో ఎటువంటి సందేహాలు వద్దని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండలాధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గూడూరు మండల దళిత జర్నలిస్ట్ అధ్యక్షులుగా వెంకటేష్.



గూడూరు జూన్,24 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండల కేంద్రంలో మంగళవారం దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక మహబూబాద్ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్, కోకన్వీనర్ ధర్మారావు శ్రీనివాస్, కో కన్వీనర్ ఇరుకుల్లా కిరణ్ కుమార్, కో కన్వీనర్ అంబాల కుమార్, ముఖ్య సలహాదారులు తక్కలపల్లి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో అధ్యక్షతన జరిగిన సమావేశంలో దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక గూడూరు మండల జర్నలిస్టుల ఐక్యవేదిక కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎల్లంకి.వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి చదువాల వీరస్వామి, గౌరవ సలహాదారు మంతెపురం.యాకయ్య ,కార్యదర్శి గొర్రె. భరత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జరిగిన సమావేశంలో అధ్యక్షులు ఎల్లంకి.వెంకటేష్ మాట్లాడుతూ దళిత జర్నలిస్ట్ సమస్యలను ప్రభుత్వ దృష్టికీ తీసుకెళ్ళి పరిష్కారదిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.తన నియమానికి సంహకరించిన మహబూబాద్ జిల్లా దళిత ఐక్య వేదిక కన్వీనర్ కట్కూరి ప్రసాద్,శ్రీనివాస్, కిరణ్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమంలోఅంబాలా.కుమార్, శ్రీనివాస్,ప్రేమ్ సాగర్,సునీల్,విజయ్ వెంకటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూరు రైతు వేదికలో ముఖ్యమంత్రితో ముఖాముఖి వీడియో వీక్షణలో అధికారులు ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ శ్రేణులు





ఆత్మకూరు జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య):మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ముఖ్యమంత్రి వీడియో వీక్షణలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆత్మకూరు మండల తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి మాట్లాడుతున్న వీడియోను వీక్షి స్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసమే రైతుబంధు అన్నారు. రైతుబంధును రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఏఎంసి చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మండల సమన్వయ కమిటీ ఎనకతల రవీందర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోరిగం స్వామి, మోరే హరినాథ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య రాజు కుమారస్వామి, లక్కర్స్ కుమారస్వామి, ఎలగొండ మొగిలి ,ఎలగొండ బిక్షపతి ,కాడబోయిన రమేషు (అంజలి ),ఎలగొండ లింగమూర్తి ,మహిళా సమాఖ్య నుండి సీఎ మెట్టు జ్యోతి పూజారి స్రవంతి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండ్లు ఇప్పిస్తామని సిపిఐ నాయకులు పైసలు వసూలు చేసిండ్రు



**- ధర్నాలు, రాస్తారోకోలు అంటూ పబ్బం గడుపుతుండ్రు**

**- సిపిఐ నాయకులపై ధ్వజమెత్తిన యూత్ కాంగ్రెస్**

కమలాపూర్ 24 మేజర్ న్యూస్ సూర్య :- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని ఆశ చూపి గత రెండు సంవత్సరాలుగా ప్రజల వద్దకు వెళ్తూ దాదాపు 300 వందల మంది పేదల ప్రజల దగ్గర నుండి సిపిఐ నాయకులు పైసలు వసూలు చేశారని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ల వద్ద బాధిత కుటుంబాలతో కలిసి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని ధర్నాలు రాస్తారోకోలు అంటూ తిప్పారని రోజులు గడుస్తున్న ఇల్లు రాకపోవడంతో బాధిత కుటుంబాలు తమ డబ్బులు తమకు ఇవ్వాలని సిపిఐ నాయకులను నిలదీయగా రేపు మాపు అంటూ తప్పించుకు తిరుగుతున్నారని మా వద్ద వారి గోడు వెళ్లబోసుకున్నట్లు తెలిపారు. ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తున్నాం అంటున్న సిపిఐ నాయకులు ఇలా పేద ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. డబ్బులు వసూలు చేసిన బాధిత కుటుంబాలతో కలిసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు

. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నిరుపేద కుటుంబాలకు ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇంటి స్థలాలు లేనివారికి అద్దె ఇంట్లో ఉంటున్నవారికి నిర్మాణం పూర్తి అయ్యి ఉన్న డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వడానికి అధికారులు ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని,అర్హులైన నిరుపేదలు ఎవరికి లంచాలు ఇవ్వొద్దని కోరారు. ఇండ్లు ఇప్పిస్తామని నిరుపేద కుటుంబాల నుండి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే యువజన కాంగ్రెస్ వారి తాట తీస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఆదేపు శ్రీకాంత్, కమలాపూర్ మండల ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, ప్రధాన కార్యదర్శి గాలిబ్ నవీన్, కార్యదర్శి మొగిలిచర్ల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు వైనాల వంశీ, సత్యపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ 3 వ డివిజన్ లో రైతుబంధు సంబరాలు



**9 రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ**

**సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**

ఏనమాముల , జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య వరంగల్ 3 డివిజన్ లో ఆరేపల్లి గ్రామము లో మంగళవారం రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. రైతు భరోసా సంబరాలలో భాగంగా సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె.ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడారు. కార్యక్రమంలో 3 వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వరంగల్ మండల పార్టీ అధ్యక్షుడు జున్ను సుధాకర్, బుద్ధ పెద్దన్న,3 వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అరుణకర్, జన్ను అనిల్ (చిట్టి), చిలుక రవి కుమార్ జన్ను యుగంధర్, జన్ను సురేందర్, బోయినీ ఐలయ్య, బండారి కుమార్, డివిజన్ యువజన నాయకులు గొల్లపల్లి రాము, జన్ను రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఐక్య వేదిక మండల కమిటీ ఎన్నిక..





## అధ్యక్షుడిగా బొజ్జ సునీల్, ప్రధాన కార్యదర్శిగా గోగు విజయ్ కుమార్.

కొత్తగూడ, జూన్ 24 (మేజర్ న్యూస్ (సూర్య)దళిత జర్నలిస్ట్ ల ఐక్యవేదిక కొత్తగూడ మండల కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కన్వీ నర్ కట్కూరి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో దళిత జర్నలిస్ట్ ఐక్య వేదిక విస్తృత స్థాయి సమావేశం తీగల ప్రేమ్ సాగర్ అధ్యక్షతన జరి గింది. దళిత జర్నలిస్ట్ ఐక్యవేదిక నూతన మండల అధ్యక్షుడిగా బొజ్జ సునీల్, ప్రధాన కార్యదర్శిగా గోగు విజయకుమార్, ఉపాధ్యక్షుడిగా సిరిగిరి సురేష్, ప్రచార కార్యదర్శిగా ఉబ్బాని శ్రీహరి, గౌరవ సలహా దారుడిగా జిమ్మిడి సంతోష్ , కార్య దర్శిగా గుగ్గిల వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొజ్జ సునీల్, గోగు విజయ్ కుమార్ లు మాట్లాడుతూ..దళిత జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమాలు చేపడ తామన్నారు.మా ఎన్నికకు సహక రించిన జిల్లా నాయకత్వానికి, కొత్తగూడ మండల సహచర జర్న లిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మైదం శ్రీనివాస్, జిల్లా కో- కన్వీనర్ లు ధర్మారావు శ్రీనివాస్, ఇరుకుల కిరణ్ కుమార్, అంబాల కుమార్, జిల్లా ముఖ్య సలహాదారులు తక్కలపల్లి శ్రీనివాస్, యాకన్న,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వాయిస్ ఫౌండేషన్ " రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్"




జనగామ టౌన్ జూన్ 24(సూర్య):-జనగామ జిల్లా కేంద్రం స్థానిక ధర్మకంచలో గల జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ హై స్కూల్లో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లు ఈరోజు మంగళంపల్లి రాజు అధ్యక్షతన జనగామ జిల్లా డీఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సోషల్ వాయిస్ ఫౌండేషన్ డ్రస్సు డ్రగ్స్ కి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతమై విద్యార్థుల్లో డ్రగ్స్ వాడకుండా అవగాహన కలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డిడబ్ల్యుఓ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. సోషల్ వాయిస్ ఫౌండేషన్ నిర్వహించిన వాలు బాల్ టోర్నమెంట్ మొదటి మ్యాచ్ డి ఇ ఓ టీం, విద్యార్థుల టీం ల మధ్యల జరగగా డీఈఓ టీం విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి వెంకట్ రెడ్డి సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు సభ్యులు ఇంకా కౌశిక్ గిట్ల చిన్న నల్ల రాహుల్ ప్రవీణ్ ఆసర్ల సుభాష్ నరసింహ వెంపటి అజయ్ చిటుకుల అశోక్ దేశ్ పాండే సంస్థ ప్రతినిధులు చిన్న రాజేందర్ విద్యాశాఖ ఎస్ఓ శ్రీనివాస్ జెడ్ పి హెచ్ ఎస్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్ల ఏఎంసి చైర్మన్ నల్ల అండాలు శ్రీరామ్ లకు పరామర్శ



## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య) దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు మాతృమూర్తి అయిన మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ అత్త గారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా మంగళవారం హైదరాబాద్ రామ్ నగర్ లో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను, ఏఎంసి చైర్మన్ నల్ల అండాలు, మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్ లను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని ఇచ్చారు. భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## డోర్నకల్ నూతన మున్సిపల్ కమీషనర్ గా నిరంజన్

డోర్నకల్ జూన్ 24: మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖలో బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ గా నిరంజన్ నియమితులయ్యారు.త్వరలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన పల్లా వీరాభిమాని మహమ్మద్ యాకుబ్ పాషా



జనగామ టౌన్. జూన్ 24 (సూర్య):-జనగామ ఎమ్మెల్యే ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్లో చికిత్స పొందిన హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన మహమ్మద్ యాకూబ్ పాషా మహమ్మద్ ఆరిఫ్ అభిమాన నాయకులు దైవ సమానులు గౌరవనీయులు మా పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా అందరి దేవుళ్ళను కోరుకుంటున్నట్టు పల్లా వీరాభిమాని మహమ్మద్ యాకుబ్ పాషా తెలిపారు వీరితోపాటు ఇమ్మడి జితేందర్ రెడ్డి మహమ్మద్ ఆరిఫ్ ఉన్నారు.

## ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న రైటర్ అబ్దుల్ ఖదీర్



మరిపెడ,జూన్ 24,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖదీర్ మంగళవారం ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని మంగళవారంఅందుకున్నారు.పోలీస్ శాఖలో నూతనంగా చేరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో వెల్ఫేర్ లో రైటర్ గా విధులు నిర్వహిస్తూ అనతి కాలంలోనే అధికారుల యొక్క మన్ననలను పొందిన ఖదీర్ సేవలను గుర్తించి ఎస్పీ ఉత్తమ పోలీస్ ప్రశంసా పత్రం అందించారు.పోలీసులకు అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ విజయశాంతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అడుప మహేష్



ఏనుమాముల, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య, ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదినం సందర్భంగా ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ చరవాణి ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన మహేష్ కు విజయశాంతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యమ కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు.

# మా భూములకు పట్టాలుఇవ్వండి...




### మాకు ఎప్పుడు రైతుబంధు..?
### నిరసన తెలిపిన బాధిత రైతులు...

కేసముద్రం, జూన్ 24: మా భూములకు పట్టాలు ఇవ్వండి.. మరీ మాకు ఎప్పుడు రైతు భరోసా సంబరాలు అంటూ.. కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన పలువురు బాధిత రైతులు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రవి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది రోజులుగా రైతన్నల ఖాతాలో కోట్ల రూపాయలు రైతు భరోసా జమ చేయడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు రైతు భరోసా సంబరాలు జరుపుకుంటున్నారని, తాము గత 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న 1,827 ఎకరాల భూముల ను 2017లో గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాణాలలో భాగంగా అటవీ భూములుగా పేర్కొంటూ పట్టాలు రద్దు చేసిందని, ఈ క్రమంలో గత ప్రభుత్వం ఎంజా య్మెంట్ సర్వే చేసి 600 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీ చేసి రైతు పేరు ,తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించారని కాని గ్రామంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్న అధికారులు పాస్ పుస్తకాల జారీ విషయాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు.ప్రజా ప్రభుత్వం బాధిత రైతులను పట్టించు కోవాలని,మా గ్రామంలో రైతులకు పాసుపుస్తకాలు లేక పోవడంతో దాదాపు 700 మంది రైతులకు పంట రుణాలు, రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా ఇతర ప్రభుత్వ పథకాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా సంబరాలు చేసు కుంటుంటే మా గ్రామ బాధిత రైతుల కండ్లలో మాత్రం కన్నీరు తిరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన భూభారతి చట్టం కింద తమ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని, తమ భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో దరావత్ రవికుమార్, భాస్కర్, లక్ పతి,రమేష్, భాషా, శ్రీను,జాన్, నవీన్, శేఖర్, వెంకన్న,బాలచందర్,రమేష్ ,భీమా, మంగమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరికి ప్రభుత్వఉచిత బస్సు సౌకర్యం కల్పించండి.



కొత్తగూడ, జూన్ 24 (మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ ఎండి, వీసీ, సజ్జనార్ ఐపీఎస్ ని కలవడం జరిగింది, వేలుబెల్లి కొత్తగూడ, మండలము,మహబూబాబాద్ జిల్లా, వేలుబెల్లి గ్రామ ప్రజలకు, చుట్టుపక్కల గ్రామపంచాయతీలకు, తండాల ప్రజలు, ఉచిత బస్సు ప్రయాణము ఉపయోగించుకోవడంలేదని, నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ వేలుబెల్లి గ్రామానికి చుట్టుపక్కల గ్రామాలకు ప్రజలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇదే డిపో మేనేజర్ కు గతంలో ఫోన్ ఇన్ ప్రోగ్రాంలో గాను, ఇతర ప్రజలు కూడా మాకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని నర్సంపేట డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడం కూడా జరిగింది, ఫోన్ ఇన్ ప్రోగ్రాంలో డిపో మేనేజర్ గారికి స్వయంగా వేలుబెల్లి గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించడం జరిగింది. నర్సంపేట డిపో మేనేజర్ నిర్లక్ష్యం చేస్తున్నారని ఎండి సజ్జనార్ కి ఈరోజు డాక్టర్ సిహెచ్ రాములు బొజ్జ ప్రణయ్ భాస్కర్, అక్కెల్లి చందు, మరియు వాళ్ళ స్నేహితులు కూడా అందరు కలిసి ఈరోజు బస్సు భవన్ హైదరాబాదు నందు వారి ఆఫీసు నందు కలిసి వినతి పత్రమును అందజేయడం జరిగింది. వారు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# వరంగల్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే భారత రాజ్యాంగం -ఆదివాసి హక్కులు -శాంతి చర్చల రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి.




### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ
### జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య.

కొత్తగూడ, జూన్ 24 (మేజర్ న్యూస్ (సూర్య)భారత రాజ్యాంగం- ఆదివాసి హక్కులు -శాంతి చర్చల పై సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 25 న నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక హక్కుల్లో జీవించే హక్కును (ఆర్టికల్ 21) గ్యారంటీ,చేసిందన్నారు.ఆర్టికల్ 19 వాక్ స్వాతంత్ర్యపు హక్కును గ్యారంటీ చేసింది. దేశ పౌరులు తమ రాజకీయ భావాలను, హక్కులను, స్వేచ్ఛగా ప్రకటించడాన్ని ప్రచారం చేసుకోవడాన్ని అనుమతించింది. మూల ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగంలో పొందుపర్చిన 5వ, 6వ షెడ్యూల్ను పూర్వపక్షం చేస్తూ కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల విధానాలను రూపొందించి అమలు చేస్తుంది. ఈ నేపథ్యంలో చేపట్టినదే "ఆపరేషన్ కగార్". ఆదివాసీ సమూహాల హననానికి ఉద్దేశించిన ఈ ప్రక్రియను నిలిపివేయాలని వారికి అండగా ఉన్న మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని 2025 జూన్ 25న వరంగల్ నగరంలో సిపిఐ ఎం. ఎల్ న్యూడెమోక్రసీ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తోంది. దేశంలోని ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో విలువైన సహజ వనరులు విస్తారంగా నిక్షిప్తమై ఉన్నాయి. నిక్షిప్తమై ఉన్న ఈ సహజ వనరులను బడా కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం విధానాలు రూపొందించి అమలు చేస్తోంది. మూల ఆదివాసీ ప్రజల జీవన విధానానికి, వారి జీవించి హక్కు అస్తిత్వానికి, జీవ వైవిధ్యానికి, పర్యావరణకు అత్యంత ప్రమాదకరమైన ఈ వినాశకరమైన చర్యలను నిలిపివేయాలని మూల ఆదివాసి సమూహాలు, వారికి నాయకత్వం వహిస్తూ ఉద్యమిస్తున్న వారిని నిర్మూలించాలన్న ఉద్దేశంతో గత కొద్ది నెలలుగా మధ్యభారతంలో "ఆపరేషన్ కగార్"ను చేపట్టి కేంద్ర ప్రభుత్వంనిర్వహిస్తోంది.వేలాదిగా భద్రత బలగాలని మొహరించి "ఆపరేషన్ కగార్" పేరిట నరమేధాన్ని సాగిస్తున్నది. ఈ హంతక నరమేధంలో 'ఇప్పటికే సుమారు 500 మందికి పైగా అమాయకపు ఆదివాసీ ప్రజలు మరణించారు. వారికి నాయకత్వం వహిస్తూ పోరాడుతున్న సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన అగ్రనాయకులతో సహా పలువురు నాయకులను కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపున "ఆపరేషన్ కగార్" నిలిపివేయాలని మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని మేధావులు ప్రజాస్వామికవాదులు వివిధ రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మావోయిస్టు పార్టీ కూడా శాంతి చర్చలకు సిద్ధమని పదేపదే కోరుతున్నది. కాల్పులు విరమణను ప్రకటిస్తూ భేషరతుగా శాంతి చర్చలకు ముందుకు వచ్చింది. అయిన కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోగా తమ ఫాసిస్టు దమనకాండను, ఆదివాసీ మానవ హననాల్ని కొనసాగిస్తూనే ఉన్నది. ఇప్పటికైనా తమవైఖరి విడనాడి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలకు రావాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.ఈ విషయాలపై నేడు జూన్ 25న అబ్బున్ ఫంక్షన్ హాల్ వరంగల్లో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించాలని,నిర్ణయించింది ఈ సమస్యను విజయవంతం చేయవలసిందిగా అన్ని వర్గాల ప్రజలను, ప్రజాస్వామిక మేధావులను కోరుతున్నది.ఈ కార్యక్రమం లో ఐఎఫ్ టీయూ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు,మాజీ ఉపసర్పంచ్ పూనెం మోహన్ రావు,పూర్ణ చందర్, ఐలబోయిన నరేష్, మద్దెల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డికి అశ్రునివాళి

### టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ



హనుమకొండ, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్యఈనాడు దినపత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ దత్తు రెడ్డి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) హనుమకొండ జిల్లా శాఖ పేర్కొంది. దత్తు రెడ్డి మరణం జర్నలిస్ట్ సోదరులకు తీరని లోటు అని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ అన్నారు. హైదరాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్న దత్తురెడ్డి మరణం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచిందని తెలిపారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న జర్నలిస్టు దత్తు రెడ్డి మరణం చాలా బాధకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, దత్తురెడ్డి హఠాత్ మరణం తీరని లోటుగా భావిస్తూ టిడబ్ల్యూజెఎఫ్ శ్రద్ధాంజలి ఘటిస్తుందని పేర్కొన్నారు.

# న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు క్యాంపస్ ప్రారంభం

## ఏఐ, రోబోటిక్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యం

హనుమకొండ, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య,విద్యార్థుల అసాధారణ విజయాలతో స్ఫూర్తి పొంది, న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరులో అధునాతన సాంకేతిక విద్యాబోధన కోసం తమ కొత్త క్యాంపస్‌ను ప్రార%శీ%భి%శీ%చింది. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండో సంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులలో అసాధారణ స్థాయిలో 93 శాతం మంది అగ్రశ్రేణి టెక్ సంస్థలు, ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థలలో ఇంటర్న్‌షిప్‌లు పొందారు. రేజర్‌పే, సర్వం ఏఐ, జూమ్‌కార్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు, డీఆర్‌డీఓ లాంటి గౌరవనీయ పరిశోధనా సంస్థల్లో వీరు ఇంటర్న్‌షిప్‌లు సాధించారు. భారతదేశ ప్రముఖ టెక్, స్టార్టప్ కేంద్రమైన ఎలక్ట్రానిక్ సిటీలో న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సరికొత్త క్యాంపస్‌ను నిర్మించింది. ఉద్యోగాలకు సిద్ధం చేసే ఆచరణాత్మక టెక్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం ఈ క్యాంపస్ ప్రధాన లక్ష్యం. ఈ కొత్త క్యాంపస్‌లో 2,500 మంది విద్యార్థులు చదువుకునే వీలు కల్పించారు. అలాగే, 1,000 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలు కూడా ఉంటాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, టెక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి ప్రత్యేక కోర్సులతో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యా విధానాన్ని రూపొందించారు. తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవిత పరిశ్రమ అనుభవంతో జోడించి, విద్యార్థులు ప్రాక్టికల్ నైపుణ్యాలతో, బలమైన ప్రొఫైల్‌తో, ఉద్యోగానికి సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుతారు. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు అత్యాధునిక అభ్యాస వాతావరణం కల్పిస్తోంది. ఇక్కడ విద్యార్థులకు రోబోటిక్స్ కోసం ప్రత్యేకంగా ఆన్-క్యాంపస్ మేకర్స్ ల్యాబ్ అందుబాటులో ఉంది. అలాగే, అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ పరిశోధనా సౌకర్యాలు లభిస్తాయి. ఐసీపీసీ వరల్డ్ ఫైనలిస్ట్, క్రెడ్, మాజీ టెక్ లీడ్ అయిన అశ్విన్ కె, మేక్‌మైట్రిప్, మాజీ ప్రిన్సిపల్ ఇంజినీర్ సౌమిత్ర మిశా, ఇస్రో, మాజీ ఉద్యోగి సిద్ధార్థ్ మాలిక్ లాంటి పరిశ్రమ నిపుణులు రూపొందించిన పాఠ్య పుస్తకాలతో విద్యార్థులు శిక్షణ పొందుతారు. ఈ వాతావరణం విద్యార్థులలో సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను, ప్రయోగాలు చేసే తత్వాన్ని పెంపొందిస్తుంది. తొలి రోజు నుంచే నిజ ప్రపంచ ఉత్పత్తులను తయారు చేసే దిశగా వారిని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల విద్యార్థులు కేవలం సైద్ధాంతిక జ్ఞానాన్ని పొందడమే కాకుండా, ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా నేర్చుకుంటారు. న్యూటన్ స్కూల్‌లో, మేము టెక్ పరిశ్రమను నేరుగా తరగతి గదిలోకి తీసుకువస్తున్నాం. దీంతో విద్యార్థుల అభ్యాసం మరింత ఆచరణాత్మకంగా, ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా, ఇంకా ప్రభావవంతంగా మారుతుంది" అని న్యూటన్ స్కూల్ సహ-వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మహేశ్వరి తెలిపారు. ఈ కొత్త క్యాంపస్‌ను విద్యార్థులందరూ కలిసి పనిచేసే వాతావరణంగా రూపొందించాం. ఇక్కడ విద్యార్థులు కేవలం సిద్ధాంతాలు నేర్చుకోవడమే కాదు, నిజమైన సమస్యలను పరిష్కరించే ఉత్పత్తులను తయారు చేస్తారు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చేపడతారు. ఉద్యోగాలకు సిద్ధంగా ఉండే గ్రాడ్యుయేట్లను తయారు చేయడమే కాకుండా, భవిష్యత్ టెక్ నాయకులను, పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే మా లక్ష్యం. వీరు రేపటి డిజిటల్ ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తారు" అని సిద్ధార్థ్ వివరించారు.న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కొత్త క్యాంపస్ కేవలం ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు. అది భవిష్యత్ నిర్మాణకర్తలు, ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక సమాజం. ఇక్కడ విద్యార్థులకు చైనా, సింగపూర్, సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ ఆవిష్కరణ కేంద్రాలలో నేరుగా పాల్గొనే అవకాశాలు లభిస్తాయి. ప్రాజెక్టులు, హ్యాకథాన్‌లు, పరిశ్రమ సవాళ్ల ద్వారా ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు. అంతేకాకుండా, అంకితమైన స్టార్టప్ ఇంక్యుబేషన్ సౌకర్యం ఉంటుంది. ఈ క్యాంపస్ సాధారణ కళాశాల కంటే ఎంతో ఉన్నతమైనది. ఇది రేపటి డిజిటల్ ప్రపంచాన్ని తీర్చిదిద్దే యువతను ప్రోత్సహించే ఒక ప్రదేశం.

## చిన్నారిని ఆశీర్వదించిన కార్పొరేటర్



గీసుగొండ జూన్ 24 (సూర్య)16వ డివిజన్ పరిధిలోని ధర్మారంలో గాండ్ల అనూష - మధు ల కుమార్తె చి" గీతాన్షీ పుట్టినరోజు వేడుకలకు కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ హాజరై చల్లాకానుక అందజేశారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు గట్టికొప్పుల రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా దాడులను ఖండించండి



## అమెరికా సామ్రాజ్యవాదం పట్ల భారత ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

## సిపిఎం సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన

జనగామ టౌన్, జూన్ 24, మేజర్ న్యూస్ సూర్య, ఇరాన్ పై అమెరికా దాడులను ఖండించాలని, పాలస్తీనా ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం ఆపాలని అమెరికా సామ్రాజ్యవాదం పట్ల భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు సిపిఐ జిల్లా నాయకులు చొప్పరి సోమయ్యలు డిమాండ్ చేశారుమంగళవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు సెంటర్లో ఇరాన్ పై సామ్రాజ్యవాద అమెరికా చేసిన బాంబుదాడులను ఖండిస్తూ అఖిల భారత వామపక్ష పార్టీల పిలుపుమేరకు సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అధ్యక్షత వహించగా రాపర్తి రాజు, చొప్పరి సోమయ్యలు మాట్లాడుతూ అంతర్జాతీయ చట్టాలను బేఖాతరు చేసి ఇరాన్ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా అమెరికా దాడులకు పాల్పడుతుందన్నారు. ఇరాన్ అణ్వాయుదాలు తయారుచేస్తున్నాయనడానికి తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ మరియు అమెరికా ఇంటలిజెన్స్ సంస్థలు వెల్లడించినా కూడా, అణ్వాయుదాలు తయారు చేస్తున్నదనే నెపంతో ఇరాన్ పై ఈ దాడికి అమెరికా పూనుకోవడం ఉద్రిక్తతలను రెచ్చగొట్టడమేనని అన్నారు. ఇరాన్ ను ధ్వంసం చేయడం, పశ్చిమాసియాపై సామ్రాజ్యవాద ఆధిపత్యం చెలాయించడానికే అమెరికా ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నదని పేర్కొన్నారు. పాల్పడుతున్నది. ఇది ప్రపంచశాంతికి భంగం కలిగించడంతో పాటు, పశ్చిమాసియాపై ఆధారపడుతున్న భారత్ వంటి దేశాలపై, కార్మికులపై, సాధారణ ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద అమెరికా దుశ్చర్యను భారత ప్రభుత్వం ఖండించాలని, అమెరికా- ఇజ్రాయిల్ అనుకూల విదేశాంగ విధాన వైఖరిని విడనాడి, యుద్ధాన్ని ఆపడంలో భాగస్వామి కావాలని సిపిఎం సిపిఐ వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచశాంతిని కోరుకునే శాంతి కాముకులు ప్రజాస్వామిక వాదులందరు అమెరికా ఏక దృవ ప్రపంచ యుద్ధం వాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్, సిపిఎం సిపిఐ పట్టణ నాయకులు మంగ బీరయ్య, అజ్మీర సురేష్ నాయక్ ,కచ్చు గళ్ళ వెంకటేష్, గంగారబోయిన మల్లేష్, రాజ్ కోయల్ కార్ శివాజీ మోటే శ్రీశైలం బి చంద్రయ్య ఎం సుదర్శన్ పి ఐలయ్య కె రవి జి నాగరాజు యాదలక్ష్మి కోయల్ కార్ కృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చర్యలు తీసుకోండి



తరిగొప్పుల జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య, మండల కేంద్రంతో పాటు మూడు గ్రామాల సరిహద్దు వద్ద 1985లో చిలివేరు నాగయ్య అంకుషాపూర్ రోడ్డు పక్కనే దర్గాను స్థాపించి పూజలు నిర్వహించారు ఇట్టి దర్గా 56 సర్వే నెంబర్లు ఉండేది మా తాతలు తండ్రులు మేము ప్రతినిత్యం కొలిచే వాళ్ళమని కొందరు దౌర్జన్యంగా సోమవారం రోజు రాత్రి దర్గాను కూల్చివేశారని మాకు వారసత్వంగా వస్తున్న గుడిని కూల్చివేయడం సరికాదని అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి పూజలు నిర్వహించే వారిని హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు అంగా ఉండి దర్గాను కూల్చివేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను చిలువేరు నాగయ్య కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

# రైతులు రైతు భరోసా నిధులను సద్వినియోగం చేసుకోవాలి...



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి..



**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతు సంబరాలు..**

కేసముద్రం, జూన్ 24: రైతుల ఖాతాలో సకాలంలో రైతు భరోసా నిధులు జమ అయిన నేపథ్యంలో రైతులు రైతు భరోసా నిధులతో తమకు కావలసిన ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేయాలని, మంచి పంట దిగుబడులు సాధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేసముద్రం, ఉప్పరపల్లి,పెనుగొండ రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వానాకాలం సీజన్ 2025 కు గాను తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా సకాలంలో తక్కువ సమయంలో రైతు భరోసా నిధులు రైతుల యొక్క ఖాతాలో జమ చేసిన సందర్భంగా కేసముద్రం మండలం లోని పై మూడు రైతు వేదికలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు భరోసా సంబరాలు కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా పాల్గొని రైతులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రైతులకు సకాలంలో రైతు భరోసా నిధులు అందినందున వాటిని సద్వినియోగం చేసు కోవాలని, ప్రైవేట్ వ్యాపారులను నమ్మి మోసపోవద్దని సీఎం సూచించారు.అదేవిధంగా రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ ఇతర పథకాలను ఉద్దేశించి రైతులతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొన్నారు. కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ..

కేసముద్రం మండలంలో 15 రెవెన్యూ గ్రామాలకు ఐదు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారుల పరిధిలో ఉన్న మొత్తం రైతులు 15991 గాను 15. కోట్ల 93 లక్షల గాను ఈరోజు వరకు 14947 రైతుల ఖాతాలో 15 కోట్ల 35 లక్షల రైతు భరోసా నిధులు రైతుల యొక్క ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. కేసముద్రం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, ఉప్పరపల్లి రైతు వేదికలో కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేసముద్రం, ధన్నసరి వైస్ చైర్మన్లు అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వర్ రావు, మహబూబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సొసైటీ డైరెక్టర్లు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,డి. రాజేందర్, ఎం.శ్రీనివాస్, ఎన్.సాయి చరణ్, కే రవి వర్మ, వి.లావణ్య,, పంచాయతీ సెక్రటరీలు, అభ్యుదయ రైతులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన





**రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి**

దేవరుప్పుల జూన్ 24 మేజర్ న్యూస్ (సూర్య):రైతు భరోసా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ ఆదేశాల మేరకు మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని రైతు వేదికలో క్లస్టర్ పరిధి గ్రామాలైన దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, మన్ పహాడ్ గ్రామాలకు చెందిన రైతులకు రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రావు అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు భరోసా పొందిన రైతులతో రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖిగా మాట్లాడారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు కూడా ఈ ముఖాముఖి రైతు సదస్సులో మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తల సలహాలు సూచనలు, ఆదర్శ రైతుల అనుభవాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణల గూర్చి రైతులకు తెలియజేయడం జరిగిందని, అలాగే రైతునేస్తం కార్యక్రమంలో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో లక్ష్మీనారాయణ ఏపిఎం వెంకట్ రెడ్డి ఏఈవో సాగర్ పంచాయతీ కార్యదర్శి మధుకర్ సీసీ లు సోమనారాయణ వీవోఏ లు గంగరాజు అస్మా హేమలత అండాలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు నేడు ఏనాటికి రైతుల పక్షపాతి కాంగ్రెస్సే

- సకాలంలో రైతులకు చేయూత
- ప్రజాహిత సంక్షేమాలతో ప్రజలు ఖుష్
- డిప్యూటీ స్పీకర్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రామచంద్ర నాయక్
- మరిపెడ పట్టణ కేంద్రంలో సీఎం,డిప్యూటీ సీఎం, వ్యవసాయ మంత్రి, డిప్యూటీ స్పీకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



మరిపెడ,జూన్ 24,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని, నాడు నేడు ఎప్పటికీ కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని రైతు హితం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కృషి చేస్తుందని డిప్యూటీ స్పీకర్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు.సాగుకు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోస సకాలంలో వేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,డిప్యూటీ స్పీకర్,డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. మండలంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రత్యక్షంగా ఉచిత కరెంటు,ఉచిత బస్సు,రూ.500 సిలిండర్, వసతిగృహాల్లు విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు పెంచి వారికి ఆపన్న హస్తం అందిస్తోందన్నారు.21లక్షల మంది రైతుల రుణ మాఫీ చేసింది,సన్నాలకు బోనస్, భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం,అర్హులైన రైతులకు ఎకరాకు రూ.6వేల రైతు భరోసా ఇలా ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు అందించిందన్నారు.తాజాగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు మొదటి విడతగా 4000వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు అందించి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందుతోందన్నారు.ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్ని విధాల బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి నాయక్,నాయకులు బోర గంగయ్య,కొండం దశరథ,గుండగాని వెంకన్న, సురబోయిన ఉప్పలయ్య, కుడితి నరసింహారెడ్డి, కారంపుడి ఉపేందర్, రవికాంత్,దూగుంట్ల వెంకన్న,బోడ రమేష్, ఇస్లావత్ బాల,తొట్టిగౌతం, యాకుబ్ పాషా,బోడ రవి, వల్లేపు లింగయ్య,గంధసిరి సోమన్న,గౌస్,సోమ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మనల్ని మనమే గొప్పగా తీర్చిదిద్దుకోవాలి








**- చదువు మనల్ని గొప్ప స్థాయి లో ఉంచుతుంది**

**- విద్యార్థి దశలో తప్పటడుగులు వేయకండి**

**- మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు కుబాటలు వేయండి**

**కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి**

కమలాపూర్ జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య :- విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే చదువే ఏకైక మార్గం అని కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం కమలాపూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దానికి ముందు ఏసీపీ ప్రశాంత్ రెడ్డికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే అబ్బాయిలు,అమ్మాయిలు మత్తు పదార్థాలకు బానిసలు అయి వారి జీవితాలను పాడుచేసుకుంటున్నారని అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో గంజాయి కి అలవాటు పడి చదువు ను వదిలేసి పని లేకుండా రోజంతా మత్తులోనే ఉంటూ మత్తే ప్రపంచంగా జీవిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో చాలా మంది తల్లితండ్రులు వారి పిల్లల పరిస్థితిని చూసి మాకు చావే శరణ్యం అన్నవిధంగా గుండెలు బాదుకుంటున్నారన్నారు. మత్తులో యువతి యువకులు ఎంతటి దారుణానికైన తెగిస్తున్నారని మత్తు పదార్థాలతో చిన్న వయసులోనే ప్రాణాలను వదులుతున్నారని పేర్కొన్నారు. పంజాబ్ రాష్ట్రం మత్తు పదార్థాల వల్ల ఎంతో గోసపడుతుందని అలాంటి పరిస్థితులు మన రాష్ట్రం లో రావొద్దు అని తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిర్మాణం కావాలని ముందడుగు వేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నార్కోటిక్ టీఎస్ ల్యాబ్ అనే ఒక సంస్థను ఏర్పాటు చేసి డ్రగ్స్ నిర్మూలన పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కాజీపేట ఏసీపీగా తాను వచ్చిన దగ్గర నుండి గంజాయి నిర్మూలనపై దృష్టి సారించి కాజీపేట డివిజన్ పరిధిలో ఉన్న 9 పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు, పోలీస్ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. నార్త్ ఇండియా నుండి చాలా మంది ఉద్యోగులు,యువకులు,లేబర్స్ ఇక్కడకు రావడం జరుగుతుందని ప్రధానంగా నార్త్ ఇండియా లో లెబర్స్ కి గంజాయి అనేది ఒక వ్యసనంగా మారి వారే ఎక్కువగా ఇక్కడకు తెచ్చి యువతను టార్గెట్ చేసి వారికి అలవాటు చేస్తున్నారని మా అన్వేషణలో తేలింది అన్నారు. ఎవరు ఇక్కడకు సరఫరా చేస్తున్నారు ఎవరు కొంటున్నారు అనే దాని పై దృష్టి సారిస్తూ గంజాయి కి ప్రధాన అడ్డాలుగా మారిన ప్రాంతాలను గుర్తించి వాటిపై దాడులు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాం గంజాయి దిగుమతి చేస్తున్నట్లుగా కానీ,సేవిస్తున్నట్లుగా కానీ అనుమానం కలిగితే 100 ఫోన్ చేయాలని లేదా తెలిసిన పోలీస్ ఆఫీసర్ కి సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలన లో మి వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ హరికృష్ణ, ప్రిన్సిపల్ రవీందర్ పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడలో అంబరాన్నంటిన రైతు భరోసా సంబరాలు.




**ధన్యవాదములు తెలిపిన రైతన్నలు**

**16 కోట్ల 08 లక్షల నిధులు నేరుగా 9299 రైతుల అకౌంట్లోకి..**

**కాంగ్రెస్ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంకు కృతజ్ఞతలు**

కొత్తగూడ, జూన్ 24 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి పిలుపులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలోరైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకరం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు ఇట్టి రైతు భరోసా నిధులు అందించినందుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు అన్ని గ్రామాల రైతు సోదరులు స్వచ్ఛందంగా ఇ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కితెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకు,తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క .. పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమశాఖమంత్రివర్యులుకు తుమ్మల నాగేశ్వరరావుకురెవెన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కురైతు సోదరులు ప్రత్యేకంగా వారికి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.కొత్తగూడ లో 16 కోట్ల 8 లక్షల రూపాయలు 9299 రైతన్నల ఖాతాదారులకు నేరుగా అకౌంట్లోకి రాష్ట్ర మంత్రులు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతన్నలు,ఆనంద వెల్లువలతో,బాణాసంచా కాల్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మండల నాయకులు, కిసాన్ సెల్ విభాగం నాయకులకు మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు పార్టీ శ్రేణులుఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల రాష్ట్ర , జిల్లా మండల గ్రామ కమిటీ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.



## నారాయణపురం

# రైతుల భూ సమస్యలు తీర్చాలి

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**సీసీఎల్ఏ కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే.**

కేసముద్రం, జూన్ 24:మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, నారాయణపురం లోని రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహబూబా బాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సిసిఎల్ఏ కమిషనర్ ను కలిసి కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి వల్ల కొన్ని వందల మంది రైతులు తమ పట్టా భూములు కోల్పోయారని, పట్టా భూములను ఆన్లైన్ లో అటవీ భూములుగా చూపించటం వల్ల భూములు కోల్పోయి ఏళ్లుగా సమస్యకి పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు.తక్షణమే భూ రికార్డులు సరిచేసి నారాయణపురం గ్రామంలోని బాదిత రైతులందరికీ న్యాయం చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ బాధితులందరికీ తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.